# అక్టోబర్ 2న మంత్రి కెటిఆర్ పర్యటన



16లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 25, సెప్టెంబర్ 2023 16 పేజీలు





- అధికార పార్టీని భయపెడుతున్న దళితబంధు, గృహలక్ష్మి, బిసి బంధు పథకాలు ..!!

వివరాలు 2 లో..

## గులాబి దళానికి మూడు పథకాలు

# ముచ్చెమటలు..!



నల్లగొండటౌన్ ప్రభాతవార్త : ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్న గులాబి దళానికి బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు పథకాలు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏ పల్లెకు వెళ్లినా మూడు పథకాలపైనే చర్చ జరుగుతుంది. హుజూరాబాద్ ఉప ఎన్నికల నేపథ్యంలో తీసుకు వచ్చిన దళిత బంధు పథకాన్ని మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 100 మందికి ఇవ్వాలని నిర్ణయించారు. రెండో విడతలో ప్రతి నియోజకవర్గంలో 1,100 మందికి ఇవ్వాలని నిర్ణయించారు.



2లో...

## కోదాడ ఎమ్మెల్యేకు

# అసమ్మతి సెగ

- కోదాడ అసెంబ్లీ అభ్యర్థిని పునఃపరిశీలించాలి
- ప్రజాభీష్టం మేరకు అభ్యర్థి మార్పు అవసరం
- బీఆర్ఎస్ పార్టీ అసమ్మతి నాయకులు

అనంతగిరి, ప్రభాతవార్త : రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రజాభీష్టం మేరకు మార్పు చేయాలని కోదాడ నియోజకవర్గ మాజీ టీఆర్ఎస్ ఇంచార్జ్ హనుమంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు.

## పట్టపగలే పిపపల్లిలో

16లో...


# దొంగల బీభత్సం

8తులాలు బంగారం,5లక్ష నగదు చోరీ

## పరీక్ష రద్దుతో అభ్యర్థుల

# పరేషాన్

- కష్టపడి చదివినా కలగని ఫలితం
- అధికారుల తప్పిదాలపై అభ్యర్థుల ఆగ్రహం
- నష్టపరిహారం ఇవ్వాలని రాజకీయపక్షాల డిమాండ్



ప్రభాతవార్త సూర్యాపేట : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిఎస్‌పిఎస్‌సి) పోటీ పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. పేపర్ల లీకేజి ఒకవైపు పరీక్షల నిర్వహణలో అనుసరించాల్సిన విధానాలు సరిగా లేకపోవడం తదితర కారణాలతో అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారు. వేలాది రూపాయలు వెచ్చించి కోచింగ్‌లు తీసుకున్నారు. పుస్తకాలతో రెండుమూడేండ్లుగా కుస్తీలు పట్టారు. నిరంతరం ప్రిపరేషన్‌పై దృష్టి సారించారు. ఎలాగైనా ఉద్యోగం సంపాదించాలని కుతుహాలంతో రేయింబవళ్లు కష్టపడి చదివారు. ఉన్నత ఆశయంతో పరీక్షలు రాయగా గ్రూప్ I ప్రిలిమ్స్ పరీక్ష రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల అభ్యర్థులు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తప్పుపడుతున్నారు. ప్రభుత్వం, టిఎస్‌పిఎస్‌సి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరుస రద్దులతో అభ్యర్థులు నిరాశనిస్పృహలకు గురయ్యారు.

2 లో..



# పరీక్ష రద్దుతో అభ్యర్థుల పరేషాన్

**మొదటి పేజీ తరువాయి**

అధికారులు ఈ విషయంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి నియమనిబంధనలు అమలు చేయకపోవడం పట్ల పరీక్షను హైకోర్టు రద్దు చేయాల్సి వచ్చిందని అభ్యర్థులు పేర్కొంటున్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ హైకోర్టు రద్దు చేయడం వెనుక అనేక కారణాలున్నాయి. పలు కారణాలను చూపుతూ టిఎస్‌పిఎస్‌సి నిర్లక్ష్యంపై హైకోర్టు స్పష్టతనిచ్చింది. ఒకసారి రద్దయితే రెండవసారైనా ఎంతో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాల్సిన అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహించారనే విషయాన్ని అభ్యర్థులతో పాటు విద్యావంతులు, మేధావులు, అధికారుల అసమర్థతను వెలేత్తి చూపుతున్నారు. ఈ ఏడాది జూన్ 11న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో చోటుచేసుకున్న లోపాలను సూచిస్తూ పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించగా వాస్తవాలను పరిశీలించిన కోర్టు పరీక్ష రద్దు చేస్తున్నట్లు తీర్పునిచ్చింది. ఒఎంఆర్ షీటుపై అభ్యర్థుల ఫోటోలు లేకపోవడం అక్రమాలు జరిగే అవకాశం ఉందని కోర్టు అభిప్రాయపడింది. బయోమెట్రిక్ తీసుకోకపోవడం వెబ్ నోట్ కౌంటర్‌లో అభ్యర్థుల సంఖ్య వేర్వేరుగా ఉండడం అనర్హులతో మెరిట్ అభ్యర్థులు మెయిన్స్ అర్హత కోల్పోతారని పేర్కొంటూ ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు హైకోర్టు పేర్కొంది. తగిన జాగ్రత్తలు తీసుకొని తిరిగి పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, టిఎస్‌పిఎస్‌సిని హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో అప్పీలు చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. జూన్ 13న పలువురు అభ్యర్థులు పరీక్ష నిర్వహణలో నెలకొన్న లోపాలు సవరించాలని టిఎస్‌పిఎస్‌సి అధికారులకు వినతిపత్రం అందచేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో కోర్టును ఆశ్రయించారు. దీంతో సమస్య మొదటికొచ్చింది. అభ్యర్థుల హాల్‌టికెట్ల మీద ఉన్న సంతకాలు ఒఎంఆర్ షీట్‌పై చేసిన సంతకాలు తేడా ఉన్నప్పటికీ పరీక్షలకు అనుమతించారని అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడానికి మరో కారణంగా చెప్పవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా 2,33,248 మంది అభ్యర్థులకు సంబంధించిన సమస్యల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహించారని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రిలిమ్స్‌లో అర్హత పొందిన వారు మెయిన్స్‌కు ఎంపిక అవుతారు. పరీక్ష నిర్వహణలో లోపాల కారణంగా మెరిట్ అభ్యర్థులు మెయిన్స్‌కు ఎంపిక కాకుండా నష్టపోయే అవకాశముంది. ప్రిలిమ్స్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించామని ఒకవైపు అధికారులు అంటున్నారు. పరీక్ష రద్దు అభ్యర్థుల్లో కలకలం రేపుతోంది. ఎంతోకాలం శ్రమించి చదువుకొని ఉద్యోగాలు వస్తాయని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. వేలాది రూపాయలు వెచ్చించి కోచింగ్‌లు తీసుకుంటే బూడిదలో పోసిన పన్నీరైందని వాపోతున్నారు. ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగాలకు సెలవులు పెట్టి ప్రిలిమ్స్ పరీక్షకు ప్రిపేర్ కాగా రద్దు కావడంతో ఆవేదన చెందుతున్నారు. తిరిగి ఈ పరీక్ష నిర్వహించేందుకు సమయం పట్టే అవకాశం ఉంది. ఈలోపు అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తే మరింత జాప్యం జరిగి అభ్యర్థులు నష్టపోనున్నారు. ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం అసమర్థత, టిఎస్‌పిఎస్‌సి అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఒకవైపు బిజెపి, మరోవైపు కాంగ్రెస్, బిఎస్‌పి, వామపక్ష పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. టిఎస్‌పిఎస్‌ని ప్రక్షాళన చేయాలంటున్నారు. కోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు అని విమర్శిస్తున్నారు. ప్రిలిమ్స్ రద్దుతో నష్టపోయిన ఒక్కొక్క అభ్యర్థికి రూ.లక్ష పరిహారం చెల్లించాలని ఆయా పార్టీల నాయకులు కోరుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు కూడా చేపట్టనున్నట్లు వారు స్పష్టం చేశారు. నిరుద్యోగుల పక్షాన నిలబడి సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాడుతామన్నారు. మళ్లీ పరీక్ష అంటేనే అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. మొదట నిర్వహించిన పరీక్షలో ఐదు ప్రశ్నలు, రెండవసారి నిర్వహించిన పరీక్షలో ఏడు ప్రశ్నలు తొలగించారు. ఒకసారి పేపర్ లీకైంది. ప్రతి సారి లోపాలు చోటు చేసుకోవడంతో అభ్యర్థులు మళ్లీ పరీక్ష రాయాలంటే గుబులు చెందుతున్నారు. అధికారులు సమర్థవంతంగా పకడ్బందీగా పరీక్ష నిర్వహిస్తారనే నమ్మకాన్ని అభ్యర్థులు కోల్పోయారు. ఏమి చేయాలో పాలుపోక అయోమయంలో పడ్డారు. ఇంతదాకా వచ్చిన తరువాత మధ్యలో వదిలేస్తే ఎలా అని ఆలోచిస్తూ తిరిగి పరీక్షకు సిద్ధం కాక తప్పదంటున్నారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలని ఆందోళనలు చేపడుతున్నారు. కరీంనగర్ జిల్లాలో ఎబివిపి కార్యకర్తలు ఆందోళన చేపట్టగా పోలీసులు అరెస్టులు చేశారు. ఖమ్మం జిల్లాలో బిఎస్‌పి నాయకులు ఆందోళనలు చేపట్టారు. అభ్యర్థులకు న్యాయం చేయాలని నష్టపరిహారం చెల్లించాలని టిఎస్‌పిఎస్‌సి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయా పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ప్రిలిమ్స్ రద్దుతో ఏదిఏమైనప్పటికీ అభ్యర్థులు తిగిరి పరీక్ష రాయక తప్పదు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక హంగులు

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**చందంపేట, 24సెప్టెంబర్, ప్రభాతవార్త:**

మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక హంగులతో సమూల మార్పులకు ముఖ్యమంత్రి కెసిఆర్ శ్రీకారం చుట్టారని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండజిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలోభాగంగా చందంపేట మండలం గుంటిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా రూ.50లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతి బాటలో ముందుకు సాగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూ కొత్తగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన సర్కారు విద్యకు తెలంగాణ ప్ర భుత్వం జీవం పోసిందని, విద్యారంగానికి సిఎం కెసిఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా మొదటి విడతగా9123పాఠశాలల్లో 3497.62 కోట్లతో పనులు చేపట్టి1000 పాఠశాలలు ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యారంగానికి నిధులు కేటాయిస్తూ విద్యారంగఅభివృద్ధికి సిఎం కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నవిద్యార్థులకు రెండు జతల యూనిఫాం, నోట్‌బుక్స్, టెక్స్ బుక్స్ ,రాగిజావ ఇవ్వాలని సిఎం నిర్ణయించారని తెలపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, మాజి ఎంపిపిలు ముత్యాల సర్వయ్య, ఏర్పుల గోవింద్ యాదవ్, రైతుబంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు యసాని రాజవర్ధన్‌రెడ్డి, స్థానిక సర్పంచులు మాదవరం శంకర్‌రావు, రమావత్ మోహన్ కృష్ణ, గోసుల అనంతగిరి, ఎంఈవో సౌమ్యనాయక్, కేతావత్ లక్ష్మణ్ నాయక్, కేతావత్ శంకర్‌నాయక్, బాను నాయక్; బలవద్ది రాజ్ బొద్దికూడా మహాలక్ష్మయ్య, రవి, జటవత్ రవి, విఠల్‌రెడ్డి, శోభన్, పర్వతాలు, నగిళ్ల మహేష్, యాదగిరిరావు, అధికారులు, పాల్గొన్నారు.

# గులాబి దళానికి మూడు పథకాలు ముచ్చెమటలు..!

**మొదటి పేజీ తరువాయి**

ప్రతి నియోజకవర్గంలో లబ్దిదారుల ఎంపికలో అర్హులైన పేద దళితులకు కాకుండా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అందుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**గృహలక్ష్మి పథకం...**

ఇంటి నిర్మాణానికి స్థలం ఉండి ఇంటి నిర్మాణం చేసుకోవాలనుకునే వారికి గృహలక్ష్మి పథకం ద్వారా రూ.3 లక్షలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించిం ది. ప్రతి నియోజకవర్గానికి 3వేల ఇళ్లకు అనుమతి ఇస్తామని పేర్కొంది. ప్రభుత్వం ప్రకటనతో నల్లగొండ ఉమ్మడి జిల్లాలోని నల్లగొండలో 23వేలు, సూర్యాపేటలో 14,200, యాదాద్రి భువనగిరిలో 13,160 ఉమ్మడి జిల్లా మొత్తంగా 50,380 మంది దరఖాస్తులు చేసుకున్నారు. తొలి విడతలో నియోజకవర్గానికి 3వేల ఇళ్ల మంజూరు చేయడంతో దరఖాస్తులు చేసుకున్న వారిలో సగం మందికి ఇంటి నిర్మాణానికి డబ్బు వచ్చే పరిస్తితి లేకుండా పోయింది. గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక విషయంలో సైతం బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉన్న వారిని అర్హులుగా ప్రకటిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**బిసి బంధు....**

చేతి వృత్తులకు చేయూతనివ్వడానికి ప్రభుత్వం బిసి కులాలకు బిసి బంధు పేరుతో రూ.లక్ష సహాయం చేయడానికి బిసి బంధు పథకాన్ని తీసుకు వచ్చింది. ప్రతి నియోజకవర్గానికి 300 మందికి రూ.లక్ష చొప్పున అందించాలని నిర్ణయించారు. బిసి బంధు పథకంసైతం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, సానుభూతిపరులకు ఇస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు పథకాలకు ప్రతి నియోజకవర్గంలో అర్హులు ఎక్కువగా ఉండటం, యూనిట్లు తక్కువగా ఉండటంతో మూడు పథకాలతో ప్రభుత్వానికి మైలేజీ కంటే మైనస్ ఎక్కువ అవుతుంది. అర్హుల ఎంపిక విషయంలో సైతంపార్టీ కార్యకర్తలకు పథకాలు వర్తింపజేయకపోతే ఒక రకమైన నష్టం .. కలుగుతుందనే భయం అధికార పార్టీ నేతలను నిత్యం వెంటాడుతుంది.

# కోదాడ ఎమ్మెల్యేకు అసమ్మతి సెగ



**మొదటి పేజీ తరవాయి**

ఆదివారం మండల పరిధిలోని శాంతినగర్‌లోని హనుమంతరెడ్డి శశిధర్‌రెడ్డి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన అసమ్మతి నేతల సమావేశంలో మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం రాబోయే ఎన్నికల దృష్ట్యా ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థి జాబితాలో కోదాడ స్థానిక ఎమ్మెల్యేను మరలా అభ్యర్థిగా ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా అధినేత కేసీఆర్ స్థానిక ఎమ్మెల్యేను అభ్యర్థిగా ప్రకటించడాన్ని సరైంది కాదని, గత నాలుగున్నర సంవత్సరాలుగా నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు దుర్వినియోగమ వుతున్న ప్రజాధనం, కాంట్రాక్ట్‌ల్లో కమీషన్‌లు, ప్రజాప్రతినిధుల వద్ద కమీషన్‌లు, సొంత పార్టీ నాయకులపై కేసులు, మహిళా ప్రజాప్రతినిధులను అవమాన పరచడం వంటి వాటిని అధిష్టానం సమర్థించినట్లుగా ప్రజలు భావిస్తున్నారని కేసీఆర్ కోదాడ నియోజకవర్గంలో ప్రజా అభీష్టం మేరకు స్థానిక ఎమ్మెల్యేకు తప్పా ఎవరికి టికెట్ ఇచ్చినా కోదాడలో గులాబీ జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై పునఃపరిశీలించి ప్రజా ఆమోద యోగ్యమైన అభ్యర్థిని ప్రకటించాలని కోరారు. గతంలో ఈ మేరకు సంతకాలతో కూడిన లేఖను పార్టీ అధినేత కేసీఆర్‌కు పంపినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా తప్పనిసరిగా బరిలో ఉంటానని శశిధర్‌రెడ్డి అన్నారు. ఒక వేళ పార్టీ అభ్యర్థిని మార్చని పక్షంలో ఇక్కడికి వచ్చిన నాయకులందరూ తనకు మద్దతు పలకాలని శశిధర్‌రెడ్డికి టికెట్ ఇస్తే మేము అందరం మద్దతు తెలుపుతామని ఏకగ్రీవంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేదేపల్లి చందర్‌రావు, యర్నేని వెంకటరత్నం, మహబూబ్‌జాని, ముక్తవరపు పాండురంగారావు, వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, పందిళ్ళపల్లి పుల్లారావు, కొనతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, ముప్పాని ఆశాశ్రీకాంత్‌రెడ్డి, బండ్ల ప్రశాంతికోటయ్య, బడేటి వెంకటేశ్వర్లు, పద్మానాగేశ్వరరావు, లింగారెడ్డి, గడ్డం మల్లేష్, కందుకూరి తిరుపయ్య, గండా వీరభద్రం, పాలడుగు ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ మండల సమన్వయ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించాలి

**కోదాడ టౌన్,ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానాన్ని టీఎస్ యుటిఎఫ్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య పేర్కొన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన ఉపాధ్యా యులు మచ్చ రామకృష్ణ ఆయన పాల్గొని మాట్లాడుతూ.. నూతన విద్యా విధానంతో కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై తీవ్ర విఘాతం కలిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ విద్యను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో 22 వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీ ఉండగా కేవలం 5080 మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో కేవలం ఒక్కసారి మాత్రమే ఉపాధ్యా యుల ఖాళీలను భర్తీ చేయడంతో సుమారు నాలుగు లక్షల మంది ఎదురుచూస్తున్నారు. సిపిఎస్ రద్దు కోసం టీఎస్ యుటిఎఫ్ రాజీవ్ని పోలు నిర్వహిస్తుందన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం చారిత్రాత్మిక అవసరంగా ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి మృతి చెందిన ఉపాధ్యాయ కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా



ఇటీవల మృతి చెందిన నడిగూడెం మండలం కలివిరాల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మచ్చ రామకృష్ణ కుటుంబానికి రూ.6లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు ఏం.రాజశేఖర్రెడ్డి, నాగేశ్వరరావు, జి.నాగమణి, సిహెచ్.రాములు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాధానం

**-డా.అంజియాదవ్**

**అనంతగిరి, ప్రభాతవార్త ::**

అన్నదానం మహాధానం గణేష్ మండలపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తి పారవశ్యానికి నిదర్శనమని డా.మల్లెబోయిన అంజయాదవ్ అన్నారు. ఆదివారం అనంతరగిరి మండల కేంద్రంలో గణేష్ యూత్ బీసీ కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా.మల్లెబోయిన అంజియాదవ్ పాల్గొని గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గణేష్ యూత్ సభ్యులు ఎంతో ఘనంగా అన్నదాన కార్య కమాన్ని నిర్వహించారని, వారికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలు కులమతాలకు అతీతంగా, చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి ప్రశాంతమైన వాతావరణంలో



జరుపుకోవాలని అన్నారు. గణేష్ నిమజ్జనం సమయంలో కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకునేటట్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు, నల్లపాటి శ్రీను, సత్యనారాయణ, గురుమూర్తి, చలపతిరావు, ప్రసాద్, శ్రీనివాసరావు, కాసర్ల వెంకటేశ్వర్లు, మంగేష్, కొమెర శ్రీకాంత్, రాము, సాయిబాబు, నాగరాజు, గోపి, నరేష్, శ్రీను, మహేష్, పాల్గొన్నారు.

# దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

**...బాలునాయక్**

**చింతపల్లి,24సెప్టెంబర్,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయంఅని టిపిసిసి ప్రధాన కార్యదర్శి , మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో ఆదివారం మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వ ర్యంలో కుర్మేడు,గొల్లపల్లి ప్రశాంతపురి తండా గ్రామాలనుంచి 200ల కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి బాలు నాయక్ ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని , ఈ సారి తప్పకుండా పార్టీని ఆదరిస్తారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కాని హామీలను ఇస్తూ ప్రజలను మోసం చేస్తుందని , 9ఏళ్ల పాలనలో ప్రజలు బిఆర్ఎస్ పాలనపట్ల విసుగు



చెందిన ఉన్నారని, కాంగ్రెస్ పార్టీవైపు చూస్తున్నా రన్నారు. పార్టీ గెలుపుకోసం అందరూ కష్టపడి పని చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగ భూషణ్, ఎంపిపి భవాని పవన్, వైస్ ఎంపిపి యాదగిరిగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణ, చందం పేట అధ్యక్షుడు బద్యనాయక్, పిపిపల్లి అధ్యక్షుడు ఎల్లయ్య యాదవ్, చింతపల్లి మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నేతలు వెంకటయ్యగౌడ్, గోవర్ధన్ రెడి, రవినాయక్, హరినాయక్, దొతిరెడ్డి, మల్లేష్ వైస్ ఎంపిపి వెంకటేశ్వర్లు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికొర్ర రాంసింగ్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు కుమార్ నాయక్, కుర్మేడు మాజీ ఎంపిటిసి శ్రీశైలం, శేఖర్ యువజన కాంగ్రెస్ నేతలు శేఖర్గౌడ్, రహీమ్ ,మధునాయక్, వసంత్, పుల్సింగ్, ఉన్నారు.

# మహాన్నదాన కార్యక్రమం

**చింతపల్లి,24సెప్టెంబర్,ప్రభాతవార్త:**

చింతపల్లి మండల కేంద్రంలో బాలా గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం చింతపల్లి ఎస్ఐ సతీష్రెడ్డి దంపతులు, మంచుకొండ జంగయ్య దంపతులు(వేణుగోపాల్కిరణ్) ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసి, మహాన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఉత్సవకమిటి సభ్యులు ఎస్ఐ సతీష్రెడ్డిని సన్మా నించారు. అదేవిధంగా చింతపల్లి మండల కేంద్రంలో రాజరాజేశ్వం స్వామి గణేష్ ఉత్సవకమిటి ఆధ్వర్యంలో శివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారంలో నివాసం ఉంటున్న అచంట కుటుంబరావు,( అమెరికా)మిట్టు యాదవ్(ఉప్పల్)లింగంపల్లి చంద్రప్రకాష్ బచ్చు సురేష్ మోత్కాల యాదయ్య, కొయిలకొండ రామకృష్ణ, రామావత్ మంగులాల్ నాయక్, గంజి రాంబాబు(మేస్త్రీ), పులకరం యాదమ్మ దాతలచే మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

**కోదాడ టౌన్ ప్రభాతవార్త:**

కోదాడ మున్సిపాలిటీ పరిధిలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లను పూర్తి చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీ నారాయణ తెలిపారు. ఆదివారం స్థానిక పెద్ద చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్ల ను కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాటా ్లడుతూ.. విగ్రహాల నిమజ్జనానికి క్రేన్లను ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గణేష్ మండప నిర్వాహకులు తమ విగ్రహాలను ప్రశాంతంగా కోదాడ పెద్ద చెరువు వద్ద నిమజ్జనం జరుపుకోవాలని కోరారు.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

**కట్టంగూర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**



దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎంపిపి జెల్లా ముత్యాలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్లు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు భాస్కర్లబాయ్, ఇస్మాయిల్పల్లి, పామనగుండ్ల ,మల్లారం, పెద్దోన్ భాయ్, ఈదులూరు,ఐటిపాముల,కట్టంగూర్,కోటమైసమ్మ బజార్, శ్రీరామ్నగర్ కాలనీలలో పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరు ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం పొలుదుగు హరికృష్ణ బాబు, మండల ప్రధాన కార్యదర్శి వడ్డె సైదిరెడ్డి, సర్పంచులు దాసరి సంజయ్,చిన్నపాక పరశురాములు, పనస సైదులు, తవిడబోయిన భవాణి, వడ్డె ఎసి సైదిరెడ్డి, గాజుల బుచ్చమ్మ, నకిరెకంటి నర్సింహ, అంతటి శ్రీను,శ్రీపాద రామకృష్ణ పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**కట్టంగూర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని పామన్గుండ్ల పరిధిలో చోటుచేసుకుంది. ఈప్రమాదానికి సంబంధించి కట్టంగూర్ పోలీసులు, మృతుని కుటింబికులు అందించిన వివరాల ప్రకారం మండలంలోని పామన్గుండ్ల పరిధిలో శనివారం సాయంత్రం తిప్పర్తి మండలం సర్వారం గ్రామానికి చెందిన ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ లేబర్ అయిన శిరసన వాడ జానయ్య(42) అను వ్యక్తి తన తోటి వర్కర్లతో కలిసి ఎలక్ట్రికల్ పోల్స్ వైర్లు సరి చేయుచుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలగా అతడని చికిత్స గురించి నార్కెట్పల్లి కామినేని ఆసుపత్రికి తీసుకువెళ్లేసరికి చనిపోయినాడు అని అతని భార్య సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ అఫ్జల్అలీ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

# బొజ్జగణపయ్యను దర్శించుకున్న సత్తయ్య యాదవ్

**నార్కట్పల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**



స్థానిక వాసవీ భవన్లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నిర్వహించిన లక్ష గణపతి హోమం మరియు గణపయ్య పూజా కార్యక్రమాలలో మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. పార్టీలకు , పదవులకు అతీతంగా ఆర్యవైశ్యులు అందించే అభిమానం , ఆత్మీయత వెలకట్ట లేనిదని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు, మండల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా వారణాసి మత్స్యగిరి తండ్రి హనుమంతు నకిరేకల్ అను నేను గత వారం రోజుల కిందట అనగా 2160/2015 2120/2008 ఒరిజినల్ డాక్యుమెంట్ నకిరేకల్ నుండి నల్లగొండకు బ్యాంకు లోను నిమిత్తం నల్లగొండకు పోవుచుండగా మోటార్ సైకిల్ ట్యాంక్ కవర్ నుండి పడిపోయినవి ఈ బ్యాంకు ఈ డాక్యుమెంట్స్ఎవరికైనా దొరికినచో ఇవ్వగలరని మనవి మరియు ఈ డాక్యుమెంట్పై ఎలాంటి లావాదేవులు జరిపిన చెల్లనేరవు అని మనవి ఎవరికైనా దొరికినచో సంప్రదించవలసిన చిరునామ

ఫోన్ 9849294917 వారణాసి మత్స్యగిరి, నకిరేకల్.

# నేలలో సేంద్రీయ పదార్థం పెంచాలి

*నడిగూడెం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

నేలలో కోట్ల సూక్ష్మజీవులు నివసిస్తాయని పంటలకు కావాల్సిన పోషకాలను గాలి, నేల నుంచి సేకరించి మొక్కలకు అందిస్తే ఆరోగ్యంగా పెరుగుతాయని గడ్డిపల్లి కృషి విజ్ఞానకేంద్రం సాయిల్ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో సేంద్రీయ రైతు శేషుకుమార్ వ్యవసాయక్షేత్రంలో సేంద్రీయసాగు, మిశ్రమాలు, కషాయాల తయారీ పంట ఉత్పత్తులకు సంబంధించి ఆదివారం జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సూక్ష్మజీవుల నిలయానికి భూమిలోని సేంద్రీయ పదార్థం ప్రధాన వనురని నేలలో సేంద్రీయ పదార్థాన్ని పెంచాలన్నారు. పలు కారణాలతో భూమిలోని సేంద్రీయ పదార్థం తగ్గుతున్నందున సూక్ష్మజీవుల సంఖ్య కూడా తగ్గుతుందన్నారు. పంటల సాగులో అధిక ఎరువులను అందిస్తూ పెట్టుబడులను పెంచుకుంటునన్నారు. పంట దిగుబడులలో పోషకాలు సక్రమంగా ఉండాలని లేనిపక్షంలో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ఈ సమస్యకు భూమిలో సేంద్రీయ పదార్థాన్ని పెంచడమే పరిష్కారమన్నారు. ఇందుకు పచ్చిరొట్టె పైర్లు వేయడం



భూమికి పశువుల ఎరువు అందించడం అవసరమన్నారు. నాబార్డు సహకారంతో రైతు నేస్తం పౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సులో సమీకృత వ్యవసాయ పద్ధతులతోనే రైతులు బలపడుతారని తెలియచేశారు. గొర్రెలు, కోళ్లు, చేపల పెంపకం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు నేస్తం పౌండేషన్ మేనేజర్ ప్రసాద్, చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి ర్యాలీ

*నడిగూడెం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమఅరెస్టుకు నిరసనగా ఆదివారం మండలంలోని కాగితారామచంద్రాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ ర్యాలీకి కాంగ్రెస్, సిపిఎం పార్టీల నాయకులు కూడా సంఘీభావం తెలి పారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుండు నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడును కావాలని కేసుల్లో ఇరికించి అక్రమ అరెస్టులకు పాల్పడ్డారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని చంద్రబాబును ప్రజాక్షేత్రంలో ఎదుర్కొనలేకనే కక్ష కట్టి అక్రమ కేసులు బనాయించారన్నారు. చంద్రబాబుకు అవినీతి మరక అంటించాలని జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు ప్రయత్నిస్తుందని




విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు ఎస్‌కె జహీర్, గ్రామశాఖ అధ్యక్షుడు పిచ్చయ్య, రఫీ, నర్సయ్య, నాగుల్‌మీరా, సత్తార్, బాబు, హుస్సేన్, మదార్‌సాహెబ్, రబ్బాని, మౌలానా, సిపిఎం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భగత్ గెలుపు కోసం యాదాద్రికి పాదయాత్ర

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 23:*



ఎమ్మెల్యే నోముల భగత్ గెలుపు కోసం యాదాద్రి లక్ష్మినర్సింహాస్వామి వరకు పాదయాత్ర చేస్తున్న దత్తుకి అనుముల మండలం పాలెం స్టేజీ వద్ద బీఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా దత్తు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో నోముల భగత్ గెలవాలని అకాంక్షిస్తూ యాదాద్రి వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నిడమ నూరు మార్కెట్ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, పాలెం సర్పంచ్ బిల్లంకంటి శ్రీను, నిడమనూరు మాజీ యూత్ అధ్యక్షుడు అన్నె బోయిన కొండలు, కట్నం నాగరాజు, బొమ్ము శివ, నాగరాజు, సాయి కుమార్, నాయకులు మామిడి శంకర్, బ్రాహ్మాచారి, రమేష్, సందీప్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమం

*మునగాల ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో వాసవి భవన్‌తో పాటు పలు వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు పాల్గొని మాట్లాడుతూ.. అన్ని దానాల్లో కల్లా అన్నదానం మిన్న అని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం పట్ల కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్లపాటి శ్రీను, సత్యనారాయణ, గురుమూర్తి చలపతి రావుప్రసాద్, శ్రీనివాసరావు, కాసర్ల వెంకటేశ్వర్లు, మంగేష్, ఆయా గ్రామాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఖానాపురం గణేష్ నవరాత్రులలో పాల్గొన్న ఎమ్మెల్యే బొల్లం

**-ప్రజలందరూ సుఖసంతోషాలతో కలిగి ఉండాలి**

**-కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

*అనంతగిరి, ప్రభాతవార్త :*

అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రులలో భాగంగా ఆదివారం కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ విఘ్నేశ్వరుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గణపతి నవరాత్రులు ప్రశాంతమైన వతావరణంలో నిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు ... ప్రజలందరూ సుఖసంతోషాలను కలిగి ఉండాలని విఘ్నేశ్వరుడిని కోరుకున్నట్లుగా తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లంకు కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలతో బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట



ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, గ్రామసర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ ఎలుగురి సైదమ్మ, మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, మాజీ ఎంపీటీసీ సోమపంగు నాగేశ్వరరావు, నాయకులు కనగాల లక్ష్మయ్య, గ్రామప్రజలకు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కోదాడ వార్త



## సీజనల్ వ్యాధులపట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

*నడిగూడెం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

స్థానికంగా ఆదివారం ఆర్‌ఎంపిల సమావేశం జరిగింది. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పొనుగోటి భుజంగరావు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున ఆర్‌ఎంపిలు గ్రామాల్లో అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్ అసోసి యేషన్ భవనాల నిర్మాణానికి స్థలసేకరణ చేయాలన్నారు. అన్ని మండల కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. సభ్యత్వ రుసుమును సమకూర్చు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకన్న గౌడ్, వెంకటప్పయ్య, రవిబాబు, శ్రీను, కాంతారావు, శ్రీశైలం, ఉపేందర్, కృష్ణ, రమేష్, లక్ష్మినారాయణగౌడ్, బడేమియా, నాగేశ్వర్ రావు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవిత వేడుకల్లో అన్నదానం

*నడిగూడెం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*



మండలంలోని బృందావనపురం గ్రామంలో అంబేద్కర్ యూత ఆధ్వర్యంలో వినాయకచవితి వేడుకలు నిర్వహిస్తున్నారు. దాతల సహ కారంతో ఆదివారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. నడిగూడెం పిఎసిఎస్ చైర్మన్ పుట్ట రమేష్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సుదీర్, బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లుట్ల శ్రీను తదితరులు అన్నదానంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. నవరాత్రుల్లో భాగంగా సాంస్కృుృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవర్ధన్, శ్రీనివాస్, శ్యాం, అమర్‌నాథ్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు. నడిగూడెం రెడ్డిబజార్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మండలంలో వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

## ఆయుష్మాన్‌భారత్‌పై అవగాహన

*నడిగూడెం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*



మండలంలోని చెన్నకేశవపురంలో సిఎఫ్‌సి సెంటర్ నిర్వాహకులు మేకల నాగరాజు ఆయుష్మాన్ భారత్ పథకంపై ఆదివారం అవగాహన కార్య క్రమం నిర్వహించారు. గతంలో ఈకెవైసి చేయించుకున్నవారికి కార్డులు మంజూరు చేశారు. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా ఎంపిక చేయ బడిన ఆసుపత్రుల్లో ఆయుష్మాన్ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా సంవత్సరానికి ఉచితంగా రూ.5 లక్షల వరకు వైద్యం పొందవచ్చని తెలిపారు. కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, వెంకటేశ్వర్‌రావు, సత్య నారాయణ, శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

# మేము సేవలు చేసాం అభివృద్ధి చేసి చూపెట్టాం

## జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గ ప్రజలకు తమ తల్లి పేరుతో ఏర్పాటు చేసి ట్రస్టు ద్వార అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని అదేవిధంగా మంథని ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపెట్టామని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని ఎస్ఎల్బి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మీసేవా మా అదృష్టం కార్య క్రమంలో మంథని మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గాన్ని అనేక సంవత్సరాలు ఒకే కుటుంబం పాలించటంతో అభివృద్ధి జరుగలేదన్నారు. ఏనాడు ప్రజల గురించి ఆలోచించని కాంగ్రెస్ నాయులు ఎన్నికలు వస్తున్నాయంటే ప్రజలపైన కపట ప్రేమ కురిపిస్తున్నారని పేదలకు ఇండ్లు,భూములు, రుణాలు ఇచ్చామని చెపుతున్నారని ఇవి ఇస్తే ఇప్పుడు ఇండ్లులేని వారు ఎందుకు ఉన్నారని ఆయన అన్నారు. నియోజకవర్గం ప్రజలకు ఏమి చేయని వారు ఓట్లకు వస్తే ప్రజలు నిలదీయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెన్షన్ పెంచుతామని ప్రకటనలు చేస్తున్నారని వారు అధికారంలో ఉన్న సమయంలో కేవలంల రూ.200మాత్రమే పెన్షన్ ఇచ్చారని ఆయన అన్నారు. ప్రస్తుతం బిఆరెఎస్ ప్రభుత్వం రూ.2016పెన్షన్ ఇస్తుందన్నారు. తనకు ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అనేక రంగాల్లో అభివృద్ధి చేసి చూపెట్టామని ఆయన అన్నారు. తనకు మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని ఆయన కోరారు. తనపైన చేస్తున్న ఆరోపణలు ఏ ఒక్కటి నిరూపించలేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలక్ష్మి పథకం, దళితబందు, బిసి బంధు, మైనార్టీ బంధు పథకం అందించే విధంగా చూస్తామన్నారు. తనను ఎమ్మెల్యేగా చేస్తే మీ బిడ్డల భవిష్యత్తు భాద్యత తాను తీసుకుంటానన్నారు. ఓటు వేసే ముందు ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమలో ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్లాల్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్గౌడ్, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు శంకర్లాల్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో ప్రశ్నించే తత్వం ఉండాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త



ప్రజల సమస్యలపైన ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరిలో రావాలి అప్పుడే సమాజం బాగుపడుతుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం మండలంలోని గోపాల్పూర్ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్లో చేరారు. ఈ సందర్భంఅ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి జడ్పీ చైర్మన్ పుట్ట మధు పార్టీ కండువావేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పెన్షన్ ఎంత ఇచ్చింది ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత ఇస్తుందో ప్రజలు చర్చించుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులను నిలదీసి ప్రశ్నించినపుడే మనం బాగుపడుతామని అలాంటప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో దళితులకు రూ.1లక్ష రుణం ఇవ్వాలంటే అనేక షరతులు పెట్టారని నేడుఏలాంటి షరతులు లేకుండా దళితబంధు పేరుతో రూ.10లక్షలు ఇస్తుందన్నారు. ప్రతి పక్షంలో ఉన్న ఎమ్మెల్యే ఏనాడు ప్రజాసమస్యలపైన పోరాటం చేయలేదని ఆయన అన్నారు. నీతికి నిజాయితి నిలువెత్తు సాక్షంగా గోపాల్పూర గ్రామానికి చెందిన మేడ రాజయ్య నిలుస్తాడన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని గ్రామయువకులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్లాల్, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్గౌడ్, తగరం శంకర్లాల్ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతికి చిహ్నాలుగా నిలిచిపోయేవి మహానీయు విగ్రహాలు

మంథని - ప్రభాతవార్త



మహానీయుల విగ్రహాలు వారి చరిత్రకు సంస్కృతికి చిహ్నాలూ నిలుస్తాయని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం సాయం త్రం మంథని బొక్కలవాగు వంతెనపైన మాజీ ఎమ్మెల్యే గడిపెల్లి రాములు విగ్రహాన్ని అదేవిధంగా అంబేద్కర్ చెరువు ఆధునీకరణతోపాటు చెరువు మద్యలో గౌతమబుద్దుడు, అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన అవిష్కరించారు. ఆ సందర్బంగా ఏర్పాటుచేసిన సమాశంలో ఆయన మాట్లాడుతూ మహానీయుల విగ్రహాల స్పూర్తితో నేటి యువతరం ముందుకు సాగాలని విగ్రహాలు సంస్కృతికి చిహ్నాంగా నిలుస్తాయని ఆయన అన్నారు. మంథనిలో ఏర్పాటు చేసుకకుంటన్న మహానీయుల విగ్రహాలతో మన చరిత్ర మనం తెలుసుకుటుంన్నామన్నారు. మహానీయులందరు బహుజనులేనని ఆయన అన్నారు. ఒకప్పుడు బ ర్రెకుంటగా పిలిచే ఈ అంబేడ్కర్ చెరువును తమ తల్లి ఎత్తుట్ట లింగమ్మ ట్రస్టుద్వారు సుందరీకరణ చేయటంతో పాటు అందంగా చెరువు మద్యలో విగ్రహాలను ఏర్పాటు చేసుకోవటం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఈ చెరువులో డ్రైనేపీ నీరు నిండి దుర్వాసన వెదజల్లేదన్నారు. నేడు ఈ చెరువుకు బన్నె చెరువు నుండి నీటినీ తీసుకవచ్చి గోదావరి జలాలతో నింపనున్నామన్నారు. భవిష్యత్తులో అంబెడ్కర్ చెరువు పర్యాటక ప్రాంతంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్లాల్ ఎంపిపి కొండ శంకర్, పార్టీ అధ ్యఓడు ఏగోలపు శంకర్గౌడ్, సీనియర్ నాయకుడు తగరం శంకరలాల్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను దర్శించుకున్న కందుల సంధ్యారాణి

గోదావరిఖని, ప్రభాతవార్త.

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామగుండం, ఎన్టీపీసీ, గోదావరిఖనిలోని పలు ఏరియాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద స్వామివారిని కందుల సంధ్యారాణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ గణనాథుని ఆశీస్సులు రామగుండం ప్రాంత ప్రజలపై ఉండాలని ఆ దేవున్ని వేడుకున్నారు. రామగుండం ప్రాంతంలో గణేష్ ఉత్సవాలని ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఆమె వెంట షంషేర్, గంగయ్య, అశోక్, గంగారాం, లక్ష్మణ్ చారి, నరేష్, ప్రణయ్, శివ, రాము, సంపత్, మనీష్, రవందర్, అనుదీప్, శ్రీకాంత్, యశ్వంత్, అవినాష్, మహేష్ తదితరులున్నారు.



## గాంధీచౌక్ గణపతి మండపంలో ఘనంగా దీపోత్సవం

మంథని - ప్రభాతవార్త



వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మంథని పట్టణంలోని గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మహిళా భక్తులతో ఘనంగా దీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా దీపాలతో ప్రతే ్యక అలంకరణ చేసి పూజలు చేశారు. అనంతరం భజన కార్యక్రమాన్ని నిర్వపి ాంచారు. ఈ కార్య ్కమం లో గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కౌన్సిలర్ వికె రవి, కజ ్జం శంకర్, కొమురోజు మదూకర్, ఒల్లాల ఆశోక్, రేపాల ఉమాదేవి, వడ్లకొండ జ్యోతి, కొమురోజు రమ్య, గుడిమల్ల సునిత, ఒల్లాల జ్యోతి, కొమురోజు రమ, కజ్జం సంధ్య, పెండ్యాల అనిత, ఒల్లాల లత, తదితరులు పాల్గొన్నారు.

## కన్నాల గ్రామ కిసాన్సెల్ అధ్యక్షునిగా పెరటి పాపిరెడ్డి నియామాకం

మంథని రూరల్ - ప్రభాతవార్త



కాంగ్రెస్పార్టీ కిసాన్సెల్ మంథని మండలం కన్నాల గ్రామ అధ్యక్షునిగా పెరటి పాపిరెడ్డిని జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్రెడ్డి నియమిస్తు ఉత్వర్వులు జారీచేయగా ఆదివారం కన్నాల గ్రామంలో ఎమ్మెల్యే శ్రీదర్బాబు పాపిరెడ్డికి నియామాక పత్రాన్ని అందించి అభినందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతలు సమస్యల పరిష్కారంలో కిసాన్సెల్ నాయకులు కృషిచేయాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలపైన అవగాహన కల్పించాలన్నారు. ఈ కార ్యక్రమంలో భూపాలపల్ల డిసిసి అద్యక్షుడు అయిత ప్రకాశ్రెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్రెడ్డి, కన్నాల గ్రామ సర్పంచ్ చిదురాల మంగ దామోదర్రెడ్డి, అధికార ప్రతినిధి తోకల మల్లేష్, మంథని కౌన్సిలర పెంద్రు రమ సురేష్రెడ్డి

## బిఆర్ఎస్ నాయకుడు పోషన్న మృతి



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నల్ల పోచమల్లు ఆదివారం ఉదయం గుండె పోటుతో మృతి చెందాడు. ఆయన మృతితో ఆయన కుటుంబానికి, బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు వాటిల్లింది. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నల్ల పోషాలు మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. పోషాలు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన ఆకస్మిక మృతి చెందడం పట్ల పూసాలలో విషాధ ఛాయలు అలుముకున్నాయి. మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పోషాలు మృతదేహాన్ని సందర్శించారు.

# మహిళ హక్కుల రక్షణ, భద్రతా భరోసా కొరకు ఛలో ఢిల్లీ జయప్రదం చేయండి - పాలడుగు ప్రభావతి, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

మహిళ హక్కుల రక్షణ, భద్రత భరోసాకై అక్టోబర్ 5న ఛలో ఢిల్లీ కార్య క్రమం జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతిపిలుపునిచ్చారు. శనివారం జిల్లాకేంద్రంలోని భాస్కర్ టాకీస్ వద్ద జీపు ప్రచారజాతా సభను ప్రారంభించి మాట్లాడారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సంవత్సరాలుగా కాలయాపన చేసి నేడు మహిళ రిజర్వేషన్ 33శాతం బిల్లును ఆమోదించారని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ లబ్ది కోసం వాడుకోవడం మానుకోవాలని చిత్తశుద్ధితో జరిగే అసెంబ్లీ తదుపరి పార్లమెంట్‌లో అమలు చేయాలన్నారు. బిజెపి అధికారం లోకి వచ్చిన తర్వాతదేశంలో మహిళలపై అకృత్యాలు ఎకు వ్వ య్యాయని అన్నారు. మహిళలపై రోజురోజుకు హింస, లైంగిక దాడులు, అత్యాచారాలు తీవ్రతరమైపోతున్నాయని, భారతదేశానికి స్వాత ంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా మహిళల రక్షణకై మార్పులేదన్నారు. పార్లమెంట్ వేదికగా మహిళ రక్షణ కోసం అనేకచట్టాలు రూపొందిస్తునా ్న



ఆచరణలో ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల దాడులను నివారించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఉపాధి హామీ పనులు సంవత్సరానికి 200 రోజులు కల్పించి రూ.600 వేతనాలు ఇవ్వాలన్నారు. కేరళ, తమిళనాడు ప్రభుత్వాల మాదిరిగా ప్రభుత్వ రేషన్ దుకాణాల ద్వారా 14రకాల సరుకులు సబ్సిడి ధరలకు అందించాలని కోరారు. ఇంటి జాగాలేని పేదలకు 125 గజాల భూమిఇచ్చి ఇంటి నిర్మాణానికి కేం ద్రం రూ.10లక్షలు, రాష్ట్రం రూ.5లక్షలు ఇవ్వాలని కోరారు. మహిళల హక్కులకోసం పోరాడుతున్న అతిపెద్ద మహిళ సంఘంగా ఐద్వా క్రియాశీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్షు రాలు పోలెబోయిన వరలక్ష్మి మాట్లాడుతూ మహిళ స్వేచ్ఛస్వాతంత్ర్యాలను కాపాడటం కంటే వారి హక్కులను ఎలా కాలరాయాలో బిజెపి ప్రభుత్వం శతవిధాలా ప్రయత్నం చేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగంపెరిగిపోయి, నిత్యావసర సరుకుల ధరలు రోజు రోజుకు చుక్కలంటుతున్నాయని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిపోయాయన్నారు. ధరలను అరికట్టడంలో కే ంద్ర ప్రభుత ్వం వైఫల్యం చెందిందన్నారు. ఈ జీపు ప్రచారజాత కార్యక్రమంలో రాష్ట్ర కమిటి సభ్యురాలు కొండ అనురాధ , ఉపాధ్ యక్షురాలు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, పాతూరి గోవర్ధన, జిల్లా కమిటి సభ్ యురాలు గోలి వెంకటమ్మ, బొల్లేపల్లి మంజుల, ఎండి.సుల్తానా, జింజిరాల ఉమ, చిన్నపాక మంజుల తదితరులు పాల్గొన్నారు.




## బతుకమ్మలతో అంగన్‌వాడీల నిరసనలు

*బీబీనగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*



అంగన్‌వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపట్టిన నిరసన దీక్షలు ఆదివారం వినూత్న రీతిలో బతుకమ్మ ఆటతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ సిఎం కేసిఆర్ నిర్లక్ష్య వైఖరి మూలంగా అంగన్‌వాడి ఉద్యోగులు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. గత 14 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంలో ధనలక్ష్మి, మన్నె శారద, శివలీల, జ్యోతిలక్ష్మి, కనకదుర్గ, పద్మ, అరుణ, రహీమున్నిసా, సంతోష, రాధిక, శ్యామల, రాజ్యలక్ష్మి, తులసమ్మ, సునిత, రేణుక తదితరులున్నారు.

# పల్లెల సమగ్రాభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే చిరుమర్తి

*కట్టంగూర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

పల్లెల సమగ్రాభివృద్ధే లక్ష్యమని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని భాస్కర్లబావిలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. తెలంగాణలో సిఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రతి పల్లె అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ప్రతి గడపకు ప్రభుత్వ ఫలాలు అందాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి ఇస్మాయిల్‌పల్లిలోని పలువాడల్లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు ఎమ్మెల్యే చిరుమర్తితో ముచ్చటపడి వినాయకుడి విగ్రహాల వద్ద ఫోటోలో దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, మార్కెట్ కమిటీ



వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, ఎంపిఓ మహ్మద్ అథర్‌ఫర్వేజ్, ఎపిఎం చొగోని వినోద, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, సర్పంచులు చిన్నపాక పరశురాములు, పనస సైదులుగౌడ్, వడ్డె సైదిరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాలడుగు బాబు, కోఆప్షన్ సభ్యులు షేక్ జానిషాష, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వడ్డె ఎసి సైదిరెడ్డి, పులిగిల్ల వెంకన్న, గాదెపాక కన్నయ్య పాల్గొన్నారు.

## దళిత బంధు నిరుద్యోగులకు చెందాలని కొండమడుగులో నిరసనలు

*బీబీనగర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి ప్రభుత్వ సంక్షేమ పథకం అయిన దళిత బంధు పథకం కేటాయింపుల్లో అర్హులైన దళితులను విస్మరించారని ఆ గ్రామ దళితులు ఆదివారం నిరసన తెలిపారు. ఈ పథకంలో ఇప్పటి వరకు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందని వారిని గుర్తించి, నిజమైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార ్యక్రమంలో మంద ఉప్పలయ్య, మంద పెంటయ్య, చిల్కాగూడెం మహంకాళి, గోపి లక్ష్మణ్, కాడిగళ్ల ముత్యాలు, బొడ్డు శివబాబు, రాంపల్లి రమేష్, కాడిగళ్ల భూపాల్, కొంగల సుదర్శన్, రొంపి శ్రీరాములు, మునిగళ్ల కృష్ణ, బండారి రాము, రాంపల్లి నర్సింగ్, మంద కిరణ్, చిన్నగల్ల బాబు, మంద నందు, రాము, సాయి, లింగం, బాలు, కొండల్, దళిత మహిళలు తదితరులున్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి జోరుగా వలసలు : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

### ....బిఆర్ఎస్ గెలుపు ఖాయం

*దేవరకొండ,24సెప్టెంబర్,ప్రభాతవార్త:*

అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుఖాయం అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ మండలం చిమలకుంట తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీనుండి 100మంది ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోచేరారు.పార్టీలో చేరినవారికి ఆయన గులాబి కండువాలు కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబి తీర్థం పుచ్చుకుంటున్నారన్నారు.ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబి పార్టీ అండగా ఉంటుందన్నారు.గిరిజనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎనలేని ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, తండాలను గ్రామ పంచాయ తీలుగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అనే



సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బడుగు బలహీన వర్గాలను ఆదుకుంటుందని, అన్ని వర్గాల వారికి న్యాయం చేయడమే లక్ష్యంగా సిఎం కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్‌గౌడ్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టివిఎన్‌రెడ్డి, కాశిరెడ్డి రవీందర్‌రెడ్డి, జైహింద్‌రెడ్డి,రేపాని ఇద్దయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు చందునాయక్, సాయిరాం, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కమిటీల నియామకం

**కట్టంగూర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త** బిజెపి కట్టంగూర్ మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా వివిధ మోర్చాలకు సంబంధించి అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ అందరూ కూడా రాబోయే శాసనసభ ఎన్నికల్లో పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు అందరూ కూడా తమ శక్తిని ఉపయోగించి నకిరేకల్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు.ఎన్నికైన వారిలో మండల ప్రధాన కార్యదర్శులు గున్నాల నాగరాజు, కారంపూడి సాయికుమార్,కోశాధికారిగా ముడుసు శంకర్ ఉపాధ్యక్షులు జనార్దన్, సైదులు, హనుమంతు, రమేష్, సుధాకర్, శంకర్, బిజెపి యువమోర్చ మండలశాఖ అధ్యక్షునిగా బసవోజు వినోద్‌కుమార్, ఓబిసి సెల్ అధ్యక్షులుగా బొడ్డుపల్లి ఆంజనేయులు, నర్సింహ,మహిళా మోర్చా అధ్యక్షురాలిగా నూనె లక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు.ఎన్నికైన నాయకులు మరియు మోర్చా అధ్యక్షులు తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ,కిషాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కోమటి భాస్కర్,ముడుసు బిక్షపతి,జిల్లా కార్యవర్గసభ్యులు పసుల సైదులు పాల్గొన్నారు.

# వాడవాడలా అన్నదానాలు

*కట్టంగూర్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలవ్యాప్తంగా వాడవాడల్లో నెలకొల్పిన విగ్రహాల వద్ద భక్తులు పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని కోటమైసమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద ఏకుల సైదులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీనులు ప్రారం భించారు. ఈ సంద ర్భంగా వారు ఏకుల సైదులును అభినందించారు.



# వినాయక మండపం వద్ద పారిజాత నర్సింహాగౌడ్ దంపతులు అన్నదానం

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



వినాయక చవితి నవరాత్రోత్సవాలలో భాగంగా చిట్యాల మండలం వెలిమినేడులోని నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో కొలువుదీరిన గణనాథుడి విగ్రహానికి ఏపీఎస్ ఫౌండేషన్ చైర్మన్ అంతటి పారిజాత నర్సింహాగౌడ్ దంపతులు శనివారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండపం వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదిదేవుడిగా భక్తుల నీరాజనాలు అందుకునే వినాయకుడి ఆశీస్సులతో విఘ్నాలను అధిగమించుదామన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఆమె దంపతులను శాలువా కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్, గోలి గణేష్ నాయకులు కాటం సత్తయ్య, దేశబోయిన మల్లేష్, కూరాకుల సురేష్, గోలి మహేష్, చిర్రగోని గణేష్, అంశల శ్రవణ్, బైకాని స్వామి, నవ చైతన్య యూత్ సభ్యులు బద్దం కృష్ణ, కంపెల్లి మల్లేష్, బద్దం మల్లేష్, పబ్బు సత్తయ్య, కంపెల్లి వెంకటేష్, నాతి విజయ్ కుమార్,పబ్బు శంకర్, కంపెల్లి వంశీ, గోలి భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.




# లడే లింగయ్యకు సిపిఎం నాయకుల ఘననివాళి

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ వ్యవస్థాపకుడు లడే లింగయ్య ప్రథమ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా లింగయ్య స్మారక స్తూపానికి ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,అవిశెట్టి శంకరయ్యలు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం పార్టీ జెండా జిట్ట నగేష్ ఎగురవేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నేటి రాజకీయాల్లో అవినీతి పేరుకు పోయిందని, నాయకుల పోకడలతోనే కార్యకర్తలు తయారవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.నీతి,నిజాయితీకి మారుపేరుగా నిలిచినది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలే అని పేర్కొన్నారు.ఎన్ని అడ్డంకులు,నిర్బంధాలు వచ్చినా కడవరకు కమ్యూనిస్టు నాయకుడిగానే లింగయ్య పనిచేశారని ఆయన చేసిన సేవలను కొనియాడారు.గ్రామంలో పార్టీని బలోపేతం చేయడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల నాయకులు లడే రాములు, గ్రామశాఖ కార్యదర్శి లడే శ్రీను వివిధ ప్రజా సంఘాల నాయకులు పేర్వారం రాములు, శేఖర్, సత్తయ్య, నరసింహ పాల్గొన్నారు.

# ప్రశంసా పత్రాలు అందించి ప్రోత్సహించడం అభినందనీయం

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్,సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణోద్యమంలో ప్రజాచైతన్యమే కీలకం. కావున గణేష్ ఉత్సవాల సందర్భంగా పర్యావరణహిత జీవనం విధానం (ఎకో ఫ్రెండ్లీ లైఫ్ స్టైల్) ను చర్చించే ఉద్దేశ్యంతో పర్యావరణ పరిరక్షణ వేదిక (ఈసీఎఫ్), జన విజ్ఞాన వేదిక తెలంగాణ (జెవివి) మరియు మున్సిపాలిటీ నకిరేకల్ సంయుక్తంగా మట్టి వినాయక మండపాల వద్దకు వెళ్ళి ప్రశంసా పత్రాలు అందించి, ప్రోత్సహించడం అభినందనీయం అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం రాత్రి డాక్టర్స్ కాలనీ అక్షర గణపతి కమిటికి ప్రశంసా పత్రం ఇవ్వడానికి ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ ఉమా రాణి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటి సభ్యులు మున్సిపాలిటి బ్రాండ్ అంబాసిడర్ కనుకుంట్ల విద్యాసాగర్రెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక బాధ్యులు రాపోలు రఘు, సతీష్, కృష్ణమూర్తి, బికుమళ్ళశ్రీనివాస్, రామకృష్ణ, మున్సిపాలిటీ పర్యావరణ ఇంజనీరు నాగరాజు, రఘునాథ్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏనుగు రఘుమారెడ్డి

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త




చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాస్రెడ్డిల ఆధ్వర్యంలో ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు ఆయన రఘుమారెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా రోహిత్ చౌదరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడుతూ, ప్రజలను చైతన్యంచేస్తూ, కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించాలన్నారు. రానున్నఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్షయంగా పనిచేయాలని చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు క్షేత్రస్థాయి నుండి అహర్నిషలు కృషి చేస్తానని రఘుమారెడ్డి పేర్కొన్నారు.

# సాగర్ బుద్ధవనాన్ని సందర్శించిన పూనా బౌద్ధులు

నాగార్జునసాగర్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:

ప్రపంచపర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ బుద్ధ వనాన్ని ఆదివారం మహారాష్ట్ర పునాకు చెందిన బౌద్ధులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు బుద్ధవనాన్ని, నాగార్జున కొండను సందర్శించి ఎంతో విశిష్టమైన ఈ ప్రాంతం తమకు అహ్లాదాన్ని, ఆనందాన్ని అందించిందని వారు అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.



# పార్వతీపుత్రుడికి ప్రత్యేక పూజలు

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని హైవే 9 కాలనీవాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని విఘ్నేశ్వరుడిని ఉత్సవ కమిటీ సభ్యుడు చిట్టిపోలు శ్రీకాంత్ సాహితి, రవికాంత్ ప్రతిభ, నారాయణ నర్మద దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజల విఘ్నాలు తొలగి ప్రతి కుటుంబం సిరిసంపదలతో తులతూగాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చెరుకు రామలింగం, రైబస అధ్యక్షుడు భీమిడి చిన్నవెంకట్ రెడ్డి, కమిటీ సభ్యులు మాయిని విక్రమ్, చెరుకు సాయి, బొడిగె శివ, బొడిగె తరుణ్, బొడిగె సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ గెలుపుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి - ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్

నార్కట్పల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.ఆదివారం పట్టణ కేంద్రంలోని జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన జిల్లా జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి హాజరయి మాట్లాడారు.మూడోసారి కేసీఆర్ను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని, కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్ళి అభివృద్ధి , సంక్షేమం గురించి వివరించాలన్నారు.విపక్షాలు ఎన్ని ఆవరోధాలు సృష్టించినా కారుదే మళ్ళీ సర్కారని పేర్కొన్నారు.ఎల్లప్పుడూ ప్రజల వెంటే ఉంటున్నామని వారే తమ బలం, బలగం అని అన్నారు.ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# అర్హులైన నిరుపేదలందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలి

చిట్యాలరూరల్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త



గృహలక్ష్మి పథకం మంజూరులో రాజకీయ జోక్యం లేకుండా, పారదర్శకంగా సర్వే నిర్వహించి అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని గుండ్రాంపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్, బీజేపీ బూత్ అధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశం గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ జోక్యం లేకుండా మొదటి విడతలో అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకం మంజూరు చేసి పేదల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. నామమాత్రంగా సర్వేలు నిర్వహించి ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకుల ద్వారా లబ్ధిదారుల లిస్టు తయారు చేయడం సరైంది కాదని, గ్రామసభ ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేస్తే గ్రామంలో అర్హులైన పేదలను గుర్తించి వారికి పథకం మంజూరు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజకీయ జోక్యంతో ఇష్టానుసారంగా గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక చేస్తే అర్హులు నష్టపోయి, ప్రభుత్వ లక్ష్యం నెరవేరదని ఆయన పేర్కొన్నారు.

# కరెంటు షాక్ తో బాలుడు మృతి



తుర్కపల్లి ప్రభాతవార్త :కరెంటు షాటుతో బాలుడు మృతి చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జిట్ట రాజు కుమారుడు జిట్టా ఆదిత్య ( 7) గ్రామంలోని వినాయక మంటపం వద్ద అన్నదాన వితరణ జరుగుతుండడంతో అక్కడ షార్ట్ కొట్టడంతో ఆదిత్యను ఆసుపత్రికి తరలించగా అక్కడ మరణించాడు.

## తుంగతుర్తికి 29న
## మంత్రులు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి రాక



శాలిగౌరారం 24 ప్రభాతవార్త

ఈ నెల 29న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ రానున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని సిఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి పనులకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అందరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామిడి సర్వయ్య, గుండా శ్రీనివాస్, మురళి, హరీష్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సత్తయ్య, చంద్రమౌళి, కృష్ణ, శంకర్, వెంకన్న, ఎం.వెంకన్న, నర్సయ్య, రఫీ, రమేష్, అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత



నాగారం 24 ప్రభాతవార్త : నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో శనివారం రాత్రి అక్రమ రవాణా చేస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా బిబినగర్ మండలం జంపల్లి ఆవాస గ్రామమైన చందునాయక్ తండా వాసి అయిన దేవుసోత్ రెడ్యా, గూగుల్ అనిల్ అను ఇద్దరు వ్యక్తులు రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని పోలీసులకు సమాచారం అందడంతో ఫణిగిరి గ్రామంలో వారిని పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఆయన తెలిపారు. టాటా ఏసి వాహనంలోని 30 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. విచారణ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ వలికి వెంకన్న, కానిస్టేబుల్స్ నాగరాజు, అప్సర్, లింగయ్య, హోంగార్డులు వెంకన్న, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన దైద రవీందర్



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొని ఆదివారం హైద్రాబాద్‌కు వచ్చిన పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డివెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి టిపిసిసి స్క్రీనింగ్ కమిటి మెంబర్‌గా నియమితులైన వారికి కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, చిట్యాల కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గోదుమలగడ్డ జలేందర్‌రెడ్డి, యండి. యూసుఫ్, వందిరిసతీష్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల వద్ద ఎమ్మెల్యే పూజలు అన్నదానాలు



భువనగిరి ప్రభాతవార్త : జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో వాడవాడలా వెలిసిన గణపతుల మండపాల వద్దకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి వెళ్లి పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాల నిర్వాహకులు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాలలో యువకుల్లో భక్తిభావం ధార్మిక కార్యక్రమాలు పెరిగి వారిలో ప్రత్యేకమైన ఐక్యత భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. నవరాత్రులు ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాలు ధార్మిక కార్యక్రమాలు కారణంగా ఆయా కాలనీల ప్రజలు భగవంతుని సన్నిధిలో జరిగే కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందుతారని అన్నారు. సర్వేజనా సుఖినోభవంతు సూత్రాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని ఎమ్మెల్యే కోరారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.





## మహిళా బిల్లు ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త : 40 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తరువాత కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33 శాతం సీట్లు కల్పిస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం పట్ల ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ .. కొత్త పార్లమెంట్‌లో బిల్లును ఆమోదించడం పట్ల రాష్ట్రంలో మహిళల్లో పండుగ వాతావరణం ఏర్పడిందని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ముగ్గురు ఎంపీలు మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం సమయంలో సమావేశంలో లేకపోవడం మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల వారి చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. మహిళల బిల్లు పట్ల కాంగ్రెస్ ఎంపీలకు విశ్వాసం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో టీఆర్ఎస్ మూడవసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టనుందని, సీఎం కేసిఆర్‌మళ్ళీ సీఎం అవుతారని అన్నారు. ప్రజలు సంక్షేమపథకాలు అమలు చేయడంలో మాట నిలబెట్టుకునే సత్తా కేసిఆర్‌కే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో ఒరిగేదేమీ లేదని స్కీములపై కాంగ్రెస్ నాయకులకు స్పష్టత కరువైందని ఆరోపించారు. ఆలేరు నియోజకవర్గంలో పల్లె నిద్ర పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను మభ్య పెడుతున్నారని, వారి మోసపూరిత చర్యలను ప్రజలు గమనిస్తున్నారని ఆమె అన్నారు. ఇటీవల మండల కేంద్రంలో ఆత్మహత్యకు పాల్పడిన ఎలిమినేటి మంజుల కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సమావేశంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చంద్రగౌడ్, స్థానిక ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాషబోయిన ఉప్పలయ్య, మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, నాయకులు యాస ఆంజిరెడ్డి, కోరె వెంకన్న, ఎలిమినేటి తిరుమలరెడ్డి, గట్టు శంకర్, కూరెల్లి నర్సిరెడ్డి, వెంకటేశం, చవిటి రాజు, బూడిద శేఖర్, తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ జంబో టీం నియామకం



### ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం కమిటి ఏర్పాటు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త : యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ నియామకం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులుగా గడ్డమీద రవీందర్ గౌడ్ ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌ను నియమిస్తూ ఆలేరు నియోజకవర్గం మండలాల వారీగా అధ్యక్షులను కమిటీ సభ్యులను నియమించడం జరిగింది. త్వరలో మండల కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కమిటీలు నియమితులైన వారికి త్వరలో కేటీఆర్ సమక్షంలో నియామక పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. నియమితులైన కమిటీ సభ్యులంతా రానున్న ఎన్నికలలో పట్టుదలతో కార్యనిబద్ధులై పార్టీ కోసం కృషి చేయాలని వారిని కోరారు. కమిటీలో నియమితులైన వారు వైస్ ప్రెసిడెంట్ బిజిని మధు, ఆలేరు టౌన్ బోర్లు సంతోషన రెడ్డి, రాజాపేట ఆర్య ప్రశాంత్ గౌడ్, యాదగిరిగుట్ట బిందెల ప్రమోద్, గుండాల కామెడి సిద్దేశ్వర్, ఆలేరుతో పాటు అన్ని మండలాల అధ్యక్షులను నియమించారు. అలాగే ప్రధాన కార్యదర్శులు ఎండి ఉస్మాన్, గుండాల జీవిలిక పల్లి వెంకటేష్, మోటకొండూర్ ధీరావత్ రాజ్ కుమార్ నాయక్, బొమ్మల రామారంతో పాటు అన్ని మండలాల ప్రధాన కార్యదర్శులను ఎంపిక చేశారు.

## కెసిఆర్ హయాంలో సర్వాంగ సుందరంగా గ్రామాలు : ఎమ్మెల్యే



చందంపేట, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో సర్వాంగ సుందరంగా గ్రామాలు ముస్తాబు అవుతు న్నాయని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండజిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు. ఆదివారం మన ఊరు మన ప్రభుత్వ మన పథకాలు కార్యక్రమంలో భాగంగా చందంపేట మండలం మూర్పునూతల గ్రామంలో 80లక్షల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామన్నారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారంచేసి అవగాహన కల్పించాలని, ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్, వైకుంఠధామాలు,మిషన్ భగీరథ, తదితర పథకాలను వివరించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, మాజీ ఎంపిపిలు ముత్యాల సర్వయ్య,ఏర్పుల గోవింద్‌యాదవ్, రైతుబంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు యసాని రాజవర్ధన్‌రెడ్డి,స్థానిక సర్పంచులు బొల్లు అలివేలు రామకృష్ణ,మాధవరం శంకర్‌రావు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వీరారెడ్డి, రమావత్ మోహన్ కృష్ణ, గోసుల అనంతగిరి,్, కేతావత్ లక్ష్మణ్ నాయక్,కేతావత్ శంకర్‌నాయక్, బాను నాయక్, బలవద్ది రాజ్ బొడ్డికూడా మహాలక్ష్మయ్య, రవి, జటవత్ రవి, విఠల్‌రెడ్డి, శోభన్, పర్వతాలు,నగిళ్ల మహేష్, యాదగిరిరావు, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణే ఎఐఐఈఎ లక్ష్యం

### యస్‌సిజడ్‌ఎఫ్ జోనల్ జనరల్ సెక్రటరీ టివిఎస్ఎన్ రవీంద్రనాథ్

మిర్యాలగూడ,సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

కేంద్రంలోని ప్రభుత్వం బడా కార్పొరేట్లను సంతృప్తి పర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ సౌత్ సెంట్రల్ జోన్ జోనల్ జనరల్ సెక్రటరీ కామ్రేడ్ టివిఎస్ఎస్ రవీంద్రనాథ్ విమర్శించారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐసిఈయూ) 41వ వార్షిక సర్వసభ్య సమావేశం సందర్భంగా బ్రాంచ్ ఆధ్వర్యంలో కార్మిక వ్యతిరేక ప్రభుత్వ విధానాలు- ఎల్ఐసి ఉద్యోగుల ముందటి కర్తవ్యం అనే అంశంపై జరిగిన సెమినార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా కామ్రేడ్ టివిఎస్ఎన్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ కేంద్రంలోని ప్రభుత్వాలు 1994 నుంచి ఎల్ఐసిని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని, అన్ని ప్రయత్నాలను ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీరోచితంగా పోరాటాలు చేసి అడ్డుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణమే ఎఐఐఈఎ లక్ష్యమన్నారు. ప్రభుత్వరంగ ఎల్ఐసిపై ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షసాధింపు చర్యలకు వ్యతిరేకంగా ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్లు, పాలసీదారులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గతంలో మాదిరిగానే ఉద్యోగులంతా మరింత రెట్టింపు ఉత్సాహంతో నూతన వ్యాపార అభివృద్ధికి, పాలసీదారులకు మెరుగైన సేవలకు పునరంకితం కావాలని, ఎల్ఐసి పురోభివృద్ధిలోనే మన భవిష్యత్తు, పాలసీదారుల సంక్షేమము, సమాజ హితము దాగి ఉన్నాయన్నారు. ప్రయివేట్ బీమా కంపెనీల మేలు కొరకే ఐఆర్‌డిఎఐ పనిచేస్తుందని ఆరోపించారు. పరిపాలన సంబంధిత అంశాల్లో కొత్త మార్పులకు శ్రీకారం చుడుతున్న సంకేతాలు యాజమాన్యం ఇస్తుందని, సంస్థ అభివృద్ధికి తీసుకునే ప్రతి చర్యను తాము బలపర్చుతామని, అదే సందర్భంగా తమ హక్కులను కాపాడుకోవడంలో రాజీపడేది లేదని స్పష్టంచేశారు. రాబోయే రోజుల్లో ఉద్యోగులందరినీ ఐక్యపరచి సంస్థ అభివృద్ధికి పాటుపడుతూ అర్హత కలిగిన న్యాయమైన వేతన సవరణను సాధిస్తామని స్పష్టం చేశారు. తొలుత బ్రాంచ్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జోనల్ ట్రెజరర్ కామ్రేడ్ ఆర్.శ్రీనివాసన్, ఐసిఇయూ సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షులు కామ్రేడ్ ఎం.ఎన్.శ్రీనివాసులు, సికింద్రాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.రఘు,డిటిఎఫ్ జిల్లా




## కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు

మఠంపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండలవ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 6వ రోజైన ఆదివారం మం డలకేంద్రంలోని జి.ఎస్.రెడ్డి కాలనీ, చింతల చంద్రయ్యబావి, సినిమాహాల్ గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గానగర్ గణేష్ మండపం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు, వీరభద్రుని గుడి విగ్రహం వద్ద కుంకుమపూజ కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మండపాల వద్ద పూజా కార్యక్రమాల అనంతరం సాయంత్రం ఆధ్యాత్మిక కార్యక్రమాలు, కోలాట భజనలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి వాతావరణం నెలకొంది.

**మట్టపల్లి వద్ద కొనసాగుతున్న గణేష్ నిమజ్జనాలు..**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద కృష్ణానదిలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. నవరాత్రి



ఉత్సవాలలో భాగంగా 6వ రోజైన ఆదివారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో మట్టపల్లికి గణేష్ విగ్రహాలు తరలివచ్చాయి. 6 రోజుల పాటు గణేష్ మండపాలలో భక్తులతో పూజలు అందుకున్న అనంతరం డిజె పాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామాలలో ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించి మట్టపల్లి కృష్ణానదిలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కృష్ణానది వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## అభివృద్ధికి పట్టం కట్టేవారు ఆర్యవైశ్యులు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



పార్టీలకు అతీతంగా అభివృద్ధికి పట్టం కట్టే నిజమైన సామాజిక స్పృహ కలిగిన వారు ఆర్యవైశ్యులని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.ఆదివారం స్థానిక వాసవి భవన్‌లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.ఆర్యవైశ్యులు కేవలం ఓటు వేసే వారే కాదు ఓట్లు వేయించే వారు కూడా, వారు పార్టీలకు అతీతంగా ప్రాంతాలను అభివృద్ధి పరిచేవారికే మద్దతునిస్తారని, ప్రతి ఆర్యవైశ్య వ్యాపారస్థులు తమ వంతుగా వంద మందికి తమకు నచ్చిన నాయకున్ని గెలిపించాలని ఓటు వేయిస్తారు, అటువంటి వారి అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని ఆయన అన్నారు.తెలంగాణ అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో ఈ నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి పరిచానని, భవిష్యత్తులో మరింత అద్భుతంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు.వాసవి భవన్‌కు త్వరలో షెడ్ ఏర్పాటు చేయిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఆర్యవైశ్య వాసవి భవన్ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యేకు కమిటి సభ్యులు మరియు మండల ఆర్యవైశ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎంపిటిసి దుబ్బాక పావని శ్రీధర్, మేకల రాజిరెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి, పసునూరి శ్రీనివాసులు, పర్రెపాటి లింగస్వామి, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండాలి - బత్తుల ఉషయ్య

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



విఘ్నాలను తొలగించే విఘ్నవినాయకుడు గ్రామంలో ప్రజలందరికీ ఆయురారోగ్యాలను, సకల శుభాలను , సంతోసాలను కలిగించాలని గణపయ్య ఆశీస్సులు అందరికీ ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య భగవంతుని కోరుకున్నారు.ఆదివారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో నెలకొల్పిన 21 వినాయక మండపాలను ఆయన సందర్శించి అందరితో మమేకమై ఉత్సాహంగా గడిపారు. గ్రామంలోని మార్కండేయ గుడి వద్ద కొలువుదీరిన గణేశుని శోభాయాత్రలో పాల్గొని, బాల గణేష్ మండపంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు ,ప్రజాప్రతినిధులు చిరుమర్తి ధర్మయ్య, బొడిగె నరసింహ,నల్లబోతు సత్తయ్య, చెరుపల్లి రఘుపతి,సిరసనవడ వెంకటేశ్వర్లు, కాసం అశోక్, గుత్తా నర్సిరెడ్డి, మల్లయ్య, నరేందర్ రెడ్డి, ఈపూరి నర్సింహ్మా, ధర్మారెడ్డి, శేఖర్ రెడ్డి, సైదులు, అశోక్, వెంకన్న, యాదయ్య, స్వామి, లింగయ్య తదితర నాయకులు, గ్రామస్థులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహాధర్నా: రాష్ట్ర కార్యదర్శి పుల్లంగారి సిద్దయ్య

రాజాపేట ప్రభాతవార్త:



అక్టోబర్ మూడో తారీఖున 1969 తెలంగాణ ఉద్యమకారుల మహాధర్నా కార్యక్రమం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తునట్లు తొలి, మలి విడత తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర కార్యదర్శి పుల్లంగారి సిద్దయ్య తెలపారు. ఆదివారం రాజాపేటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 1969 తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం నుండి తెలంగాణ ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర అధ్యక్షులు చక్రహరి రామరాజు ఆధ్వర్యంలో అనేక విధాలుగా ఉద్యమకారుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వం కనీసం స్పందించలేదని, 69 తెలంగాణ ఉద్యమకారులంతా 70సంవత్సరాలు పైబడి అనేక ఆర్థిక ఇబ్బందులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. వారిని తెలంగాణ సమరయోధులుగా గుర్తించి గౌరవప్రదమైన పెన్షన్ సౌకర్యము, ఉచిత వైద్య సౌకర్యము ఉచిత బస్సు పాసు గృహ వసతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాలన్నింటిలో 1969 తెలంగాణ ఉద్యమమే కీలకమని, ఆనాడు పోలీసు లాఠీ దెబ్బలు తిని కేసుల్లో ఇరుక్కొని జైల్లోకి వెళ్లి కొంతమంది వికలాంగులుగా మారి ఉద్యోగాలు రాక నేటికీ సజీవ సాక్షులుగా మిగిలారని, ఆనాటి విద్యార్థులు ఒక సంవత్సరం మొత్తం ఉద్యమంలో ఉండి ఒక విద్యా సంవత్సరాన్ని కోల్పోయి జీవితంలో ఎంతో నష్టపోయారన్నారు. ఆనాటీ ఉద్యమకారులంతా ఉద్యమ స్ఫూర్తితో మలి ఉద్యములో కూడా కీలకంగా పాల్గొన్నారన్నారు. రెండు ఉద్యమాలో కీలకంగా పాల్గొన్న అసలైన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించకపోవడం చాలా దారుణం అందుకే రాష్ట్రంలోని అన్ని జిల్లాల 69 ఉద్యమకారులు ఈ మహాధర్నాలో పాల్గొంటున్నారని కోరారు. భువనగిరి జిల్లాలోని 69 తెలంగాణ ఉద్యమకారులంతా మూడో తారీకు జరిగే మహాధర్నా కార్యక్రమంలో తప్పక పాల్గొని డిమాండ్ల సాధన కోసం తోడ్పడాలని రాజాపేట నుండి రాష్ట్ర కార్యదర్శి పుల్లంగారి సిద్దయ్య జిల్లాలోని రాజాపేట ఆలేరు మిగతా ప్రాంతంలోని ఉద్యమకారులంతా పాల్గొనాలని కోరారు.



## ఘనంగా లక్ష్మీ గణపతి హోమం

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని వాసవీ భవన్‌లో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.ఉత్సవాలలో భాగంగా ఆదివారం వాసవి భవన్‌లో అలంపల్లి కిషన్ పద్మల సహకారంతో లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో హోమంలో పాల్గొని భక్తి శ్రద్ధలతో లక్ష్మీగణపతులను ఆరాధించారు.అనంతరం స్వామి వారి పూజా కార్యక్రమాలను నిర్వహించి దాతలు దోసపాటి విష్ణుమూర్తి మరియు సహచరుల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ పాల్గొని ప్రారంభించారు.అంతకుముందు ఆయన వినాయకుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అందరికీ సకల శుభాలు కలగాలని ప్రార్థించారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు, పట్టణ ఆర్యవైశ్యులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన భవనాలు, పనులను అధికారులతో పరిశీలించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు



*మిర్యాలగూడ రూరల్,సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అక్టోబర్ మొదటి వారంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యటించనున్న నేపధ్యంలో అదివారం స్థానిక ఎమ్మెల్యే భాస్కర్‌రావు అధికారులతో కలిసి పరిశీలించారు. కెటిఆర్ పర్యటనలో భాగంగా పలు పనులకు శంకుస్థాపన, నూతన భవనాలు ప్రారంభించనున్న నేపథ్యంలో మిర్యాలగూడ పట్టణంలోని డబుల్‌బెడ్‌రూమ్‌ఇండ్లను, స్థానిక మినీ రవీంద్రభారతి, వైకుంఠదామం, సంత్‌సేవాలాల్‌భవనం, మహాత్మాజ్యోతిబాపూలే భవనం, అంబేద్కర్ భవనం నిర్మాణ పనుల పురోగతిని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, పబ్లిక్‌హెల్త్ ఎస్ఈ వెంకటేవ్వర్‌రావుతో భాస్కర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిగిలి ఉన్న నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను అదేశించారు. ఈ కార్యక్రమంలో అర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావు, మండల రైతుబంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, రవీందర్‌నాయక్, తహాశీల్దార్ హరిబాబు, డిఈ గణేష్, సాయిలక్ష్మి, ఏఇ రాంబాబు, కాంట్రాక్టర్ వింజం శ్రీధర్ తదిరులున్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు అధునిక వైద్యాన్ని అందించడమే లక్ష్యం

### ముగిసిన రాష్ట్రస్థాయి ఈఎన్టి డాక్టర్ల సదస్సు

### ఏఓఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్



*మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాలకు అధునిక వైద్యాన్ని అందించడమే లక్ష్యమని, చెవి,ముక్కు గొంతు వైద్య చికిత్సలను మరింత నైపుణ్యం, మెరుగ్గా చేసేందుకు మిర్యాలగూడలో జరిగిన రాష్ట్రస్థాయి ఈఎన్టీ(ఏఓఐ) సదస్సు దోహదపడుతుందని ఏఓఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.శేఖర్‌రెడ్డి అన్నారు. అదివారం అర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎమ్మనుయేల్, డాక్టర్ వంశీకష్ణలతో కలిసి అయన మాట్లాడుతూ సదస్సుకు ఊహించిన విధంగా రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి వైద్యులు, పిజి విద్యార్థులు 500మంది ప్రతినిధులు హాజరయ్యారని,ఉత్సాహ పూరిత వాతావరణంలో ఈఎన్టి వైద్య రంగంలో నూతన అవిష్కరణలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై నిపుణులైన వైద్యులు చరన్చ, ప్రసంగాలలో పాల్గొని జూనియర్లకు విషయ పరిజ్ఞానం కల్పించారన్నారు. చెవి, ముక్కు, గొంతు 12 శస్త్ర చికిత్సలు థైరాయిడ్, పేరోటిక్, డిసిఅర్, మేస్టిపైడ్ తదితర సర్జరీలను అధునిక పరికరాలతో మిర్యాలగూడలోని ఈఎన్టి హాస్పిటల్ నుండి నిర్వహించి ప్రత్యేక ప్రసారం చేసి సీనియర్, జూనియర్ డాక్టర్స్‌కు మరింత అర్థమయ్యేలా అవగాహన కల్పించారన్నారు. ప్యానల్ డిస్కషన్‌ను డాక్టర్ అఫిస్‌బోస్, క్విజ్‌ను డాక్టర్ వస్కులర్ మేనేజ్‌మెంట్‌పై డాక్టర్ లావణ్య, లైవ్ సర్జరీపై డాక్టర్లు రమేష్ కిరణ్, శోభన్‌బాబు, వెంకట్రామిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, డి.శేఖర్‌రెడ్డి, సత్యకిరణ్, అరుణకుమారి, ఏ విధంగా పేపర్ ప్రజెంటేషన్ చేయాలనే అశంపై డాక్టర్ ఎల్సు దాకర్‌రెడ్డిలు వివరించారని తెలిపారు. సర్జరీలపై వైద్య నిపుణులు ప్రముఖ ఈఎన్‌టి డాక్టర్లు మోహన్‌రెడ్డి, మేఘనాథ్, జీవిఎస్‌రావు, సంపత్‌చంద్రప్రసాద్(బెంగళూర్), మార్విగ్రోవర్(రాజస్థాన్)ల పర్యవేక్షించారన్నారు. రాష్ట్ర సదస్సుకు అపూర్వ స్పందన లభించిందన్నారు. వారి వెంట డాక్టర్లు గంగా వరప్రసాద్, రాకేష్‌లున్నారు.




## తప్పుడు దృవపత్రాలతో పక్కదారి పట్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### దళితులపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలి

*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త*

దళితులపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడంతో పాటు దళితుల స్థలాలను అక్రమిస్తున్న వారిపై అధికారులు, ప్రజాప్రతినిధులు కఠిన చర్యలు తీసుకొని దళితులకు న్యాయం చేయాలని మాలమహానాడు జాతీయ వర్కింగ్ అధ్యక్షుడు ముండ్లగిరి కాంతయ్య పేర్కొన్నారు. అదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన బాధిత కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని సంతోష్‌నగర్ కాలనీకి చెందిన శైలజకు ఇంటి స్థలాన్ని ఓ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అక్రమించుకోవడంతో, న్యాయం కోసం ఉన్నతాధికారులను కలిసినప్పటికీ ఏ మాత్రం ఫలితం లేకపోవడంతో కోర్టును అశ్రయించిందన్నారు. శైలజ ఇంటిని అక్రమించుకున్న మేక రవికిరణ్, అనిత భార్య జమునలపై కేసు నమోదైయిందన్నారు. కోర్టులో కేసు నడుస్తునప్పటికీ అధికారులు ఎలాంటి ముందస్తు అనుమతలు లేకుండా నిర్మాణంలో ఇంటిని కూల్చివేయడం ఎంత వరకు న్యాయమన్నారు. మేక సీతమ్మ పేరుతో నకిలీ ధ్రువపత్రాలను సృష్టించి అమె పేరుతో ఎలాంటి పహాణిలు, రెవిన్యూ రికార్డులు లేనప్పటికీ నాలా అనుమతితో అధికారులు ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేశారో సమాధానం చెప్పాలన్నారు. తప్పుడు దృవపత్రాలతో అధికారులను పక్కదోవ పట్టించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు కళ్ల శైలజకు తగు న్యాయం చేయాలని అయన కోరారు. అయన వెంట వజ్రగిరి అంజయ్య, వంగూరు జయమ్మ, సుధీర్, వల్లంపట్ల రాములు, ప్రవీణ్, దేవదానంలున్నారు.




## కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం ఆదర్శనీయం

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

ఈనెల 27వ తేదీన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉదయం 10:30కు నిర్వహించే జయంతి వేడుకలలో తెలంగాణ రాష్ట్ర మంత్రులచే విడుదల కానున్న యూనిటీ చిత్రం( ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితంపై డాక్యుమెంటరీ చిత్రం) ట్రైలర్‌ను 23వ తేదీ సాయంత్రం రవీంద్ర భారతి, పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్లలో శాసనమండి సభ్యులు ఎల్.రమణ, మాజీ పార్లమెంట్ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ఆవిష్కరించారు. జాతీయ చేనేత దినోత్సవ రూపకర్త యర్రమాద వెంకన్న నేత మాట్లాడుతూ.. చిత్ర దర్శకులు బడుగు విజయకుమార్ ప్రతిభాపాటవాలను కొనియాడారు. చిత్ర నిర్మాత చిరందాస్ ధనంజయ ప్రయత్నాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ నటులు మైం మధు, మాస్టర్ భాను, కెమేరా మహేష్, దుదుపల, ఎడిటర్ రాజు చెన్నూరి, సతీషన చారి, వాయిస్ ఓవర్ రాజు, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ జయరాజ్, గజం గురునాధం, గడ్డం వెంకటేశం, గుండేటి శ్రీధర్, రాంనర్సయ్య పాల్గొన్నారు.







## వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీటీసీ కవితాఇంద్రారెడ్డి

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*



ఆత్మకూరు గ్రామానికి చెందిన రాచమల్ల వెంకటయ్య చౌటుప్పల్‌లో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వర్తిస్తుండగా గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మృతి చెందగా సమాచారం తెలుసుకున్న స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి మృతుని స్వగృహానికి వెళ్లి మృతుని భౌతిక దేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహకారం అందించి మనోధైర్యం చెప్పారు. వారితోపాటు తవిటి లక్ష్మి వెంకన్న, ఎండీ అజీమ్, నాతి రాజు, స్వామి, యెలగందుల మల్లయ్య, ఎలిమినేటి ఎలేందర్, ఎలిమినేటి సత్తయ్య, రాచమల్ల జగన్, రాచమల్ల నారాయణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట డిపో డ్రైవర్లకు ఘనసన్మానం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట గ్రామంలో యాదగిరిగుట్ట నుండి రాజాపేటకు ప్రతిరోజు మినీ బస్సుల ద్వారా విధులు నిర్వహించుచున్న యాదగిరిగుట్ట డిపో డ్రైవర్లను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు. పి.బి.నర్సయ్య, డి.వెంకటేష్, కే. మల్లేష్, కే. లవయ్య, కండకర్లు పి.నర్సయ్య, పి.శ్రీనివాస్‌లను అసిస్టెంట్ మెసేజర్ ఎం.హుస్సేన్ డిపో ఉద్యోగులు జి.ఎన్.రావ్‌ల సమక్షంలో రాజాపేట గ్రామస్థులు చేనేత శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేసేజర్ వి.బి.డిలు నర్సయ్య, పి. శ్రీనివాస్‌లు రాజాపేట గ్రామస్థులతో అరుణాచలం గిరి ప్రదక్షిణ గురించి, యాదగిరిగ్గు-రాజాపేట మార్గంలో గిఫ్ట్ స్కీం బాక్స్ ఏర్పాటు గురించి తెలియజేశారు. ఇందుకు రాజాపేట గ్రామస్థులు సానుకూలంగా స్పందించారు.

## టిడిపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా గడ్డం అంజయ్య గౌడ్

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన గడ్డం అంజయ్య గౌడ్ తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ రెగు బాల నరసయ్య ఆదివారం ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనంతల నర్సింహారెడ్డి, సత్యనారాయణ చారి, మండల పార్టీ ప్రెసిడెంట్ మచ్చ నరసింహ గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు చిత్రల శ్రీనివాస్ గౌడ్, నాయకులు పలాస వెంకన్న, బాబురావు, రాచర్ల నరసింహులు, భోగ సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, వడ్డే వెంకటేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌ను ఖండించాలి

ఆలేరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:
తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు రిమాండ్‌పై తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీజేపీ బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు తక్షణమే అధికారికంగా ఖండించాలని ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ రేగు బాలనర్సయ్య డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ కేంద్రంలో భరత్‌నగర్‌లో విఘ్నేశ్వర స్వామికి నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా ఉండాలని త్వరగా విడుదల కావాలని పూజలు నిర్వహించి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణశాఖ అధ్యక్షులు రాచర్ల నరసింహులు, తెలుగుదేశం పార్టీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బోగ సంతోష్,



యాదగిరిగుట్ట మండల పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌గౌడ్, నరసింహారెడ్డి, గడ్డం అంజయ్య, సత్యనారాయణ, చారి , పోలాసు వెంకన్న, బాబురావు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కోతుల స్వైర విహారం



## గ్రామాల్లోని ప్రజలపై పడి తీవ్ర గాయాలు చేస్తున్న వానరాలు

## పట్టింపు లేని పాలకులు, సంబంధిత అధికారులు

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:
మండలంలోని గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. వీటి తాకిడికి గ్రామాల్లో వరి సాగు చేసిన రైతులు తాళ్లను ఎక్కే గీత కార్మికులు పంటలు, వృత్తిని నష్టపోవడమే కాకుండా భయాందోళనకు గురవుతున్నారు. గ్రామాల్లోకి వందల సంఖ్యలో విచ్చేసిన వానరాలు వరి పొట్టకు వచ్చిన సమయంలో పెరికి వేసి రైతులను నష్టపరుస్తున్నాయి. పొలాల్లో ఒక్కరే ఉంటే వారిని ఈ వానారాలు తరుముతున్నాయి. కొత్తగా వరి సాగులో పిలకలు వచ్చిన పంటను చిన్నగా ఉన్న వానరాలు వాటిని కొరికి వేసి నాశనం చేస్తున్నాయి. పొలాల వద్దకు వెళ్లాలంటేనే వానరాలు ఎక్కడ మీద పడి కరుస్తాయోనని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. దీనికి తోడుగా తాళ్లపై ఉన్న కల్లు లొట్ల వద్దకు ఎక్కి అందులో ఉన్న కల్లును ధ్వంసం చేస్తున్నాయి. వీరికి వేరే దారి లేక బాణాసంచాతో వానరాలను భయపెట్టినప్పటికి ఆ ప్రాంతాల నుంచి వెళ్లి గ్రామాల్లోని ఇండ్లలో జొరపడి వంట సామాగ్రిని, తిను బండరాలను, పండ్ల చెట్లను ధ్వంసం చేస్తున్నాయి. గమనించిన గ్రామాల ప్రజలు వానటిని వెళ్లగొట్టే ప్రయత్నం చేస్తే మీద పడి తీవ్ర గాయాలు పాలు చేస్తున్నాయి. మండలంలోని దూపహాడ్, లింగాల, మాచారం, పెన్‌పహాడ్, సింగారెడ్డిపాలెంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రజలను తీవ్రంగా గాయపరిచి ఆసుపత్రి పాలు చేసిన సంఘటనలు అనేకం ఉన్నాయి. దూపాడు గ్రామానికి చెందిన బిట్టు లచ్చయ్య అనే వ్యక్తి కోతుల బారినపడి సుమారు ఆరు నెలలపాటు మంచానికే పరిమితమైన సంఘటనలు ఉన్నాయి. ఇంత జరుగుతున్న తమకేమీ పట్టనట్టు పాలకులు సంబంధిత అదికారులు చోద్యం చూస్తున్నారు. ప్రజల మానప్రాణాలు కాపాడాల్సిన అదికారులు పాలకులే ఇలా ఉంటే తమ గోడు ఎవరికి చెప్పుకోవాలని గ్రామాల్లోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడదను తప్పించేందుకు వాటిని పారద్రోలంటే గ్రామానికి రెండు చొప్పున కొండంగులను తీసుకొచ్చి వాటి బాధ్యతను అధికారులు పాలకులు వహించి తమ ప్రానాలను కాపాడాలని గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు.

# ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:


పోచంపల్లిలో ఫోటో ఎక్స్పోర్ట్ 2023 పోస్టర్‌ను ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి ఆవిష్కరించారు. అక్టోబర్ 6, 7, 8వ తేదీలలో హైదరాబాదులోని కేబీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న ఫోటో ఎక్స్పో 2023 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి కోరారు. భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 23 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేడు మారుతున్న కాలనుగుణంగా ప్రతి సంవత్సరం నూతన కెమెరాలు కొనుగోలు చేయాల్సిన ఆవశ్యత ఫోటోగ్రాఫర్లకు ఏర్పడిందని ఆయన అన్నారు. కానీ సుమారు 28 శాతం జీఎస్టీతో ఫోటో గ్రాఫర్లు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సాంకేతిక ఆధునికతలతో ఏర్పాటు చేసిన 2023 ఫోటో ఎక్స్పో కార్యక్రమంలో ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ హాజరై నూతన సాంకేతికాన్ని అలవర్చుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భోగచంద్ర శేఖర్, మండల అధ్యక్షుడు గుద్దేటి పాండు, ప్రధాన కార్యదర్శి కేమ విష్ణుమూర్తి, ఉపాధ్యక్షులు రచ్చ సుధాకర్, సహాయ కార్యదర్శి రవ్వ నవీన్, కోశాధికారి చెక్క శ్రీనివాస్, మాజీ అధ్యఉఉలు దోరనాల గణేష్, కార్యవర్గ సభ్యులు గోదాసు సత్యానారాయణ, విగ్నేష్, దొడ్డిమోని వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాధునికి చిత్రాన్నం మహాకుంభ నైవేద్యంతో ప్రత్యేక పూజలు

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో ఆదివారం వినాయక స్వామి వారికి చిత్రాన్న మహాకుంభ నైవేద్యంతో ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రి ఉత్సవాల సంద్భంగా విఘ్నేశ్వరునికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విశేష పూజలను చేసి తమ భక్తిని చాటుకున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొలువుతీరిన గణనాధుడు నిత్యం పూజలు, భజనలతోపాటు విశేష కార్యక్రమాలతో భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ చిత్రాన్న మహాకుంభ నైవేద్య పూజ విధానం గూర్చి వివరించారు. భక్తులు తొచినంత పులిహోరను తీసుకొచ్చి శ్రీస్వామి వారి ముందు ప్రత్యేక పాత్రలో పోసి పూజలు నిర్వహించారు. చిత్రాన్న పాత్రకు పూలమాలలు పూలతో ప్రత్యేకంగా అలంకరించి గణనాధుని ఆకృతిని ఏర్పాటు చేసి మంగళహారతులు భజనలతో పూజలతో స్వామివారిని కొలిచారు. మహాకుంభ పులిహోర పాత్రకు చుట్టూ దీపాలను వెలిగించిన మహిళలు అందరూ సంతోషంగా ఉండాలని ఆరోగ్యంగా కొనసాగాలని వేడుకున్నారు. అంతకముందు నాల్ల శేఖర్, పద్మ దంపతులు శ్రీస్వామివారికిఙ ప్రత్యేక



పూజలు చేశారు. నైవేద్యం సమర్పించారు. అనంతరం మహాకుంభ నైవేద్య పులిహోరను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్, బీరు సుదర్శన్, సోమసాని చంద్రం, బెజుగం సంతోష్ కుమార్, బెజుగం నాగభూషణం, ఇమ్మడి శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింలు, నంగునూరు సత్యనారాయణ , నిశాంత్, యశ్వంత్, పుల్లూరు శ్రీనివాసులు, నాళ్ళ శేఖర్, బెజుగం చంద్రశేఖర్, బెజుగం సత్యనారాయణ, నుంగునూరు డీలర్ రాజేశ్వర్, మాశెట్టి శ్రీనివాసులు, ఉప్పల రమేష్, మహిళలు చిన్నారులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. . పులిహోర దాతలు పాల్గొన్న దాతలకు భక్తులకు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ గోత్రనామార్చనలు చేశారు. ఆలయంలో వినాయకుడు ఇతర దేవుళ్ళ ఆకృతలతొ అలంకరించారు. చిన్నారి, మన్విని, ప్రవళిక, భువన, సహస్ర, స్వీటీ, మహశ్రీ ఇతర చిన్నారుల పాల్గొన్నారు.

## సూర్యాపేట




# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

ఆలేరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:
ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో సంతోష్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల ఉత్సవాలకు



హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, సారాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ భక్తి బావాన్ని పెంపొందించుకోవాలి

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:
గ్రామాల్లో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికంగా భక్తి బావాన్ని పెంపొందించుకోవాలని సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మల్లేపల్లి కరుణాకర్ అన్నారు. ఆదివారం మండల పరిదిలోని దూపహాడ్ గ్రామంలోని అశోక్ నగర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద మల్లెపల్లి కరుణాకర్ శైలజ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అన్నదానం మహాదానమని ఈ



అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ దాచేపల్లి నాగేష్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు జడ వీరయ్య, నాయకులు బచ్చు రామ్మూర్తి, ఎరుకల అరవింద, ఎరకల సైదయ్య, ధనియాకుల వెంకటేశ్వర్లు, మల్లెపల్లి లక్ష్మీనారాయణ, మల్లేపల్లి రామయ్య, బిట్టు బాస్కర్‌రావు, మల్లెపల్లి వీరబద్రం తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభం

మోటకొండూర్ ప్రభాతవార్త:
మోటకొండూర్ మండల పరిధి లోని తేర్యాల గ్రామంలో ఎస్ డి ఎఫ్ నిధులతో సిసి రోడ్డును సర్పంచ్ పంజాల సత్యనారాయణ, ఎంపీటీసీ పోలేపల్లి జ్యోతి స్వాములు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మంత్రి మాధవి, ప్రభా



కర్, తునికి, రేణుక ఉపేందర్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బలగాని రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రనగర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా శ్రీకాంత్ నియామకం

తుర్కపల్లి ప్రభాతవార్త:
తుర్కపల్లి మండల యూత్ అధ్యక్షులు బాలు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇంద్రనగర్ యూత్ అధ్యక్షుడుగా సదల శ్రీకాంత్ ఉపాధ్యక్షుడుగా దొంతుల సిద్దు, ప్రధాన కార్యదర్శిగా చెక్కల మహేష్, నియమించారు. ఈ కార్యక్రమంలో



యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి వల్లేపు రమేష్, గంధమల్ల గ్రామశాఖ అధ్యక్షులు ఎల్లేష్, ఇంద్రనగర్ గ్రామశాఖ అధ్యక్షులు ప్రశాంత్ తదితరుల పాల్గొన్నారు.

# మిషన్ భగీరధ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతాం



తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలో మిషన్ భగీరధ కార్మికుల మండల జనరల్ బాడీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం హాజరై మాట్లాడుతూ.. మిషన్ భగీరధలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని లేని యెడల సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఇప్పటికే మిషన్ భగీరధ అధికారులకు, కలెక్టర్‌కి అనేక సార్లు విన్నవించమని, అయిన కనీస చలనం లేదని, అందుకే సమ్మె బాట పట్ట బోతున్నమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్షులు తలారి మాతయ్య, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్.మల్లేశం, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు చంద్రమౌళి, బొమ్మలరామార మండల అధ్యక్షులు మహేష్, బీబీనగర్ మండలాధ్యక్షులు జంగయ్య, తుర్కపల్లి మండల అధ్యక్షుడు బండారి శ్రీను, జే.బాబు, బానోత్ భాస్కర్, శ్రీకాంత్, రాజు, కోట భాస్కర్, రవి కిరణ్ పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలపై మరింతగా ఏఐటీయూసీ ఉద్యమించాలి



భువనగిరి ప్రభాతవార్త:

ఈనెల 22 నుండి 24వ తేదీల వరకు తమిళనాడు రాష్ట్రంలోని తిరుపూర్ మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలలో భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ హాజరయ్యారు. ఈ సమావేశాల్లో దేశవ్యాప్తంగా ఉద్యోగులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు 103 సంవత్సరాలుగా ఈ దేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించిన చట్టాల రద్దుతో పాటు భవిష్యత్తులో కార్మిక వర్గం నిర్వహించాల్సిన పోరాటాలు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విదానాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ప్రధానంగా మధ్యాహ్న భోజనం, అంగన్వాడీ, ఎన్‌హెచ్ఎం 2వ ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ కార్మికులు, మున్సిపల్ ఇతర అనేక రంగాల్లో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు, సమ్మెలపై చర్చించడం జరిగింది. రాష్ట్రంలో కార్మికులు నిర్వహించే ఆందోళన పోరాటాలకు జాతీయ సమితి తమ సంపూర్ణ మద్దతు తెలియజేసిందని ఇమ్రాన్ తెలిపారు.

# అవకాశ వాదంతో బీజేపీకి లొంగిపోయిన కేసీఆర్

## మునుగోడు ఎన్నికల్లో స్వార్ధం కోసం వామపక్షాల పొత్తు



భువనగిరి ప్రభాతవార్త:

అవకాశవాదంతో బీజేపీకి లొంగిపోయిన కేసీఆర్ మునుగోడు ఎన్నికల్లో రాజకీయ అవసరాల కోసం వామపక్షాల సహకారం తీసుకొని ఎన్నికల్లో గెలుపొందారని, సిపిఎం పార్టీ రాష్ట్ర సభ్యులు సోమయ్య విమర్శించారు. సీపీఎం పార్టీ కార్యకర్తలకు ఆదివారం నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. నికరమైన వామపక్షాల బంధాన్ని త్రోసిపుచ్చి అవకాశవాదంతో తమ కూతురు లికకర్ కేసు నుండి బయటపడడానికి బీజేపీతో కుమ్మక్కై తన రెండు నాలుకల ధోరణి బయట పెట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి తమ అన్యాయులకు ప్రభుత్వ సొమ్మును కట్టబెడుతున్నాయని విమర్శించారు. పార్టీ పతాకాన్ని పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, గంధమల్ల మాతయ్య, వనం రాజు, బర్ల వెంకటేష్, బందెల ఎల్లయ్య, పర్వతి బాలకృష్ణ, బండి రవి, దండుగిరి, దండు యాదగిరి, కల్లూరి నాగమణి, బొడ భాగ్య, కొత్త లలిత తదితరులు పాల్గొన్నారు.

# గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చామల, కిరణ్ కుమార్‌రెడ్డి

మోటకొండూర్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలో గణేష్‌నగర్ యూత్ సభ్యులుచే కొలువుదీరిన గణనాధునికి టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని వేద పండితులు మణికంఠ శర్మచే ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గణనాధుని కరుణా కటాక్షాలతో ప్రజలందరూ సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ బోలగాని ప్రవీణ్ నాగరాజు, ఉసిరి కాయల మహేష్, శ్రీనివాస, ఉపేందర్, గణేష్ నగర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పెసరు లింగారెడ్డికి అమ్మ యాది పెండెం ఫౌండేషన్ పురస్కారం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లికి చెందిన ఉపాధ్యాయులు, కవి పెసరు లింగారెడ్డికి గుండాల మండలం బ్రాహ్మణ పల్లికి చెందిన అమ్మ యాది పెండెం ఫౌండేషన్ వారి సాహిత్య పురస్కారం లభించింది. గత రెండు దశాబ్దాలుగా తెలుగు సాహిత్య రంగంలో ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని తెలంగాణ సాహిత్య పరిషత్ తొలి అధ్యక్షులు నందిని సిద్ధారెడ్డి, లోక కవి అందెశ్రీ, ప్రముఖ కవులు నాలేశ్వరం శంకరం, కందుకూరి శ్రీరాములు చేతుల మీదుగా అందించారు. ఆదివారం బ్రాహ్మణపల్లిలో జరిగిన ఫౌండేషన్ 12వ వార్షికత్సోవ సభలో పెండెం సత్యనారాయణ, యాదాద్రి జిల్లా రచియతల సంఘం అధ్యక్షుడు పోరెడ్డి రంగయ్య, స్రపధాన కార్యదర్శి బండారు జయశ్రీ, ప్రజా భారతి, సాహిత్య సంస్థ అధ్యక్షులు దేవినేని అరవింద రాయుడు, బండి రాజుల శంకర్, రామ్ ప్రసాద్, మర్రి జయశ్రీ, వెంకన్న, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఆయుష్మాన్ భారత్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఆయుష్మాన్ భారత్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపూర్ గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం చేపట్టిన ఆయుష్మాన్ భారత్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి కార్డులు 5లక్షల వరకు ఉచింతగా వైద్యం అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నరేందర్ శక్తి కేంద్రం ఇంచార్జ్ బల్లు నర్సింలు దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మోహర్రం వీడ్కోలు ధార్మిక సభ

భువనగిరి ప్రభాతవార్త:



భువనగిరి షియా ముస్లిం సంఘం ఆధ్వర్యంలో మోహర్రం తుది వీడ్కోలు ధార్మిక సభ ఆదివారం ఖాజీ మోహిల్లాలోని షియా మసీదులో సభ నిర్వహించడం జరిగింది. అనంతరం మతం ప్రదర్శన చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ రజా హుసేన్, సయ్యద్ కల్బే హుసేన్ తెలిపారు. ముఖ్యఅతిధిగా మత గురువు శంస్ అబ్బాస్ నఖ్వీ ధార్మిక ప్రసంగం చేస్తారు. ఆయా కార్యక్రమాల్లో లాయర్ అలి, మహేది హుస్సేన్, తఖీ హుసేన్, హైదర్ అలీ, సజ్జాద్, అజ్గార్, అద్నాస్ రజా, బాసిత్ అలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ ప్రజారోగ్యమే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన బొట్ల రాజు అనారోగ్యంతో బాధపడుతున్న అతనికి ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.2లక్షల ఎల్ఓసి చెక్కును యాదగిరిగుట్టలో గొంగిడి నివాసంలో ఆదివారం గొంగిడి మహేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బొట్ల మహేష్, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, మండల నాయకులు జివిలికపల్లి వెంకటేష్, బొట్ల మంగపతి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా విష్ణుసహస్రనామ పారాయణములు

**మేళ్ళచెరువు సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీమాన్ నేపాల్ కృష్ణమాచార్యస్వామి, ముడుంబ మధుసూదనాచారి సారథ్యంలో భాగవత సప్తాహము, నారాయణ హవనము, విష్ణుసహస్రనామ పారాయణములు, పంచామృతాభిషేకములు, నిత్యపూర్ణాహుతి, హారతులు, వాహనసేవలు, విశేషఅర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో రామానుజదాసులు జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, రంజిత్‌రావు, వినోద్‌రావు దంపతులు, మునగాల రామమోహన్‌రావు అరుణ, నారంగ్ చంద్రశేఖర్‌పాండే, శ్రీనివాసరావుతోపాటు పెద్ద సంఖ్యలో



వేదపండితులు, జీయర్‌స్వామివారి శిష్యబృందం, ఆలయ అర్చకులు, పరిశ్రమ అధికారులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రులలో అన్నదానం

**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో పలు వార్డులలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రుల సందర్భంగా ఆదివారం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.స్థానిక రాఘవేంద్రకాలనీ 13వ వార్డులో, గ్రంధాలయం వీధిలో ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈఅన్నదాన కార్య క్రమాలను డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, రైతు సమన్వయ సమితి మండల చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, లలితా భరత్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన



కార్యదర్శి చిత్తలూరు పెదసైదులు, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, వింజమూరు రాములు, నిర్వాహకులు యాదా అనిల్, యాదా శేఖర్, పొలిశెట్టి వినయ్, ప్రభాకర్‌రెడ్డి, రాము, యాద సందీప్, రాంరెడ్డి, మాల్యాద్రి, ఎకె.సుమంత్, కందిబండ శ్రీనివాసరావు, పోతుగంటి సత్యం, వెంపటి వెంకన్న, గరిణె సతీష్, రావులపల్లి నారాయణ, గుండా శ్రీనివాస్, సాయి నాగరాజు, జింకల భాస్కర్, మధు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గణేష్ శోభాయాత్ర

**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

నేరేడుచర్లలోని సాగ్వత్ టాకీస్ పాలకేంద్రం వద్ద నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రుల ముగింపు సందర్భంగా ఆదివారం శోభాయాత్రను అత్యంత వైభవంగాసాంప్రదాయసిద్దంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ప్రత్యేకంగా విద్యుత్ దీపాల అలంకరణతో, పూలమాలలతో అలంకరించిన వాహనంపై గణనాధునిమేళతాళాలతో బాణసంచాతో, కోలాట ప్రదర్శనలతో వీధి వీధినా ఊరేగింపు చేశారు. అనంతరం కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, నాగండ్ల శ్రీధర్, పట్టణ టిడిపి అధ్యక్షుడు పొనుగోటి జంగారావు, నిర్వాహకులు వీరమల్ల సత్యనారాయణ, తడకమల్ల పరమేశం, గొల్ల సుధాకర్, పొన్నం రవి, అల్లు నాగభూషణం, మునగాల సురేష్,



శ్రీనునాయక్, జెల్లా నాగేశ్వరరావు,రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, చిత్తనూరి సత్యనారాయణ, నక్కల జగన్మోహన్, ఎర్సింగ్ నారాయణ, చిలకల రమేష్, వెంకన్న, గొల్ల సుమంత్, వి.రాజ్యలక్ష్మి, గొల్ల సద్దుణ, టి.అరుణ, పి.సునీత, పి.శోభ, పి.లక్ష్మి, కె.జయలక్ష్మి, ఎన్.భవాని, సిహెచ్.పద్మ, వై.విజయలక్ష్మి, ఎం.మౌనిక, జి.సౌమ్య, ఎ.జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలి

**ఆలేరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**



గణేష్ నవరాత్రులు ఉత్సవాలు పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ భక్తి బావం కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎగ్గిడి శ్రీశైలం అన్నారు. ఆదివారం రోజున 8వ వార్డు భరత్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బొజ్జ గణపయ్యకు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎగ్గిడి విద్యాసాదర్, ప్రశాంత్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**ఆలేరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**



నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. ఆదివారం రోజుల ఆలేరు మున్సిపల్ పరిధిలో సీఎం ఫండ్ రిలీఫ్ లబ్దిదారులు 3వ వార్డు సముద్రాల అనసూర్య 25000 4వ వారు సముద్రాల బారతమ్మ 60000 ఎండీ అప్రిన్ 25000 5వార్డు నాగా చారీ 30000 12వ వార్డు పెరబోయిన శేఖర్ 20000 6వ వార్డు వల్లెపు శ్రీను 50000 వస్పరి నర్సయ్య 34000 గజరాజు సంపత్ 14500 7వ వార్డు రాపల్లి విక్రమ్ తదితరులు లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

# సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించాలని డిమాండ్

**ఆత్మకూర్ఎస్, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బందు, బీసీ బందు, పించన్లు, మైనార్టిబందు, గృహలక్ష్మి, డబల్‌బెడ్ రూమ్ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 25న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ చక్రయ్య, గంపల ఎల్లయ్య, నాయకులు కోతి లక్ష్మారెడ్డి, గోలి బాగ్యమ్మ, రేణిగుంట రవి, ఎడ్ల నవనీత, రేణిగుంట్ల పర్వతాలు, గంపల ధనమ్మ, గరిగంటి బిక్షావమ్మ, చింతపల్లి వెంకటమ్మ పాల్గొన్నారు.

# గీతా పారాయణం ద్వారానే పరిపూర్ణ మానవత్వం

**ఆలేరు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త:**




గీతా పారాయణం ద్వారానే మానవులలో పరిపూర్ణ మానవత్వం సిదిస్తుందని వేద పండితులు గట్టు నర్మదావేనుగోపాల చార్యులు అన్నారు. ఆదివారం మండలంలోని శారాజిపేట లో ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్ట మొదటి సారిగా నిర్మించిన నిత్యవిభూతి క్షేత్రంలో, గీతా స్తూప ప్రారంబోత్సవం ఈ నెల 27న ప్రారంభిస్తున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.




# అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది

**తుంగతుర్తి 24 ప్రభాతవార్త**



అన్ని దానాలల్లో కెల్లా అన్నదానం గొప్పదని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగందర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శారద నగర్‌లో శ్రీసాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గణేషుడికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అన్ని దానాలల్లో కెల్లా అన్నదానం గొప్పదని ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలన్నారు. వారి వెంట ఎంపిపి కవిత రాములుగౌడ్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, సీతయ్య, దొంగరి శ్రీనివాస్, భిక్షం, ఉత్సవ కమిటీ సభ్యులు అనిల్, నాగరాజు, రాజు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి సహస్రనామ అర్చనలు

**మేళ్ళచెరువు సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**



స్థానిక శ్రీవాసవిభవన్ ఆవరణలో ఆదివారం గణపతి నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాలలో భాగంగా సహస్రనామ అర్చనలు, శ్రీవాసవిమాత అమ్మవారికి అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. మోటమర్రి లక్ష్మికాంతరావు సామ్రాజ్యలక్ష్మి, దాసా మధుసూదన్‌రావు సామ్రాజ్య లక్ష్మి, కొప్పురావూరి నాగరాజు సంధ్య, విజయశంకర్ నాగేశ్వరమ్మ, మారం వంశీ శృతి, ఊట్కూరు లక్ష్మిపతి శ్రీదేవి, వరగాని నాగరాజు కళ్యాణి, పసు మర్తి నరేష్ పావని పీటలపై ఆశీనులుగా కాగా సుదర్శనం ప్రసాదాచార్యులు పంచామృతాభిషేకములు, హోమములు, విశేష పూజలు జరిపించారు. పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ముఖ్య అతిథి, జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మాశెట్టి అనంతరాములును పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమాలలో పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యసంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ విద్యార్థికి ఆర్థిక సహాయం

**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

క్రాంతినికేతన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన తూముకుంట్ల శివకు ఆదివారం నేరేడుచర్ల ఎస్ఆర్‌కె కాంప్లెక్స్‌లో క్రాంతినికేతన్ సంస్థ చైర్మన్, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. పేదవాడైన శివ కష్టపడి ఎంబిబిఎస్ సాధించినా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ సహకారం అందించాలని కోరడంతో మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరం సంస్థ ద్వారా సహకారం అందించినట్లు సంస్థ చైర్మన్ క్రాంతికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది సుంకరప్రదీప్తి, అరిబండి కిరణ్‌కుమార్, నిమ్మగడ్డ సుబ్బారావు, రాంశెట్టి రాంబాబు, జగిని శ్రీనులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ కేంద్రంలో జరిగే మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

*తుంగతుర్తి 24 ప్రభాతవార్త*

ఈ నెల 29న మండల కేంద్రంలో జరిగే రాష్ట్ర వైద్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నియోజకవర్గంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగందర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రితో పాటు రోడ్డు విస్తరణ పనులు, కల్వర్టు నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రులు పాల్గొననున్నారని అన్నారు. మండల నుంచి 4 వేల మందికి పైగా జన సమీకరణకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ పథకాలు ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మొదటగా అమలు చేసి చూపాలని డిమాండ్



చేశారు. అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసగించడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, దొంగరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మెన్ రమేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, దేవాలయ చైర్మెన్ ముత్యాల వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయండి

*తిరుమలగిరి 24 ప్రభాతవార్త*

ఈ నెల 29న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో మంత్రి హరీష్‌రావు పర్యటనను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని ప్రవంతి సతీష్‌కుమార్, పిఏసిఎస్ చైర్మెన్



పాలేపు చంద్రశేఖర్, కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పిఏసిఎస్ డైరెక్టర్లు, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, విద్యార్థి యువజన నాయకులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యేపర్యటన

*శాలిగౌరారం 24 ప్రభాతవార్త*



తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ సోమవారం మండలానికి రానున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని సిఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో గృహలక్ష్మి లబ్దిదారులకు ప్రొసిడింగ్ కాపీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరు విజయవంతం చేయాలని కోరారు.

## ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా అంజయ్య

*శాలిగౌరారం 24 ప్రభాతవార్త*

వీరనారి చిట్యాల ఐలమ్మ 128వ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా శాలిగౌరారం వాసి తెలంగాణ రజక ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాందారి అంజయ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ పోరాటం యావత్ తెలంగాణ ప్రజానీకానికి స్ఫూర్తిదాయకమని ఆమె స్ఫూర్తిని యావత్ సమాజానికి తెలియజేయడానికి ఐలమ్మ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తుందని అందుకు రజక ఉద్యోగుల సంఘం తరపున తెలంగాణ గవర్నమెంట్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. నియమకానికి సహకరించిన జయంతి ఉత్సవ కమిటీ చైర్మెన్ అక్కరాజు శ్రీనివాస్, ఎమ్మెల్సీ బసవ సారయ్య, రజక ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

*అడ్డగూడూరు 24 ప్రభాతవార్త*

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని జానకిపురంలో చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జానకిపురం గ్రామానికి చెందిన ఆకుల మహేష్‌కు గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికి చెందిన ననుబాల మంజుల(32) తో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం, శనివారం రాత్రి భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్తాపం చెందిన మంజుల కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో పురుగుల మందు సేవించింది. కుటుంబ సభ్యులు చూసి వెంటనే తిరుమలగిరి ఆసుపత్రికి తరలించే లోపు మార్గ మధ్యలో మృతి చెందినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

*అడ్డగూడూరు 24 ప్రభాతవార్త*



వినాయక ఉత్సవాల సందర్భంగా మండలంలోని చౌళ్లరామారం గ్రామ శ్రీరామ మిత్ర మండలి యూత్ ఆధ్వర్యంలో వినాయకుడి మండపం వద్ద ఆదివారం కొమ్మిడి బ్రదర్స్ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్డగూడూరు ఎస్ఐ నాగరాజు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొమ్మిడి నర్సిరెడ్డి, మండల నాయకులు మెట్టు భాస్కర్‌రెడ్డి, సంజీవరెడ్డి, యూత్ సభ్యులు నరేందర్‌గౌడ్, సతీష్‌రెడ్డి, జ్యోతి సాగర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఫణికుమార్, రోహిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే రాక

*అడ్డగూడూరు 24 ప్రభాతవార్త*



తుంగతుర్తి నియోజకవర్గ శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ సోమవారం మండల కేంద్రంలోని ఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో వివిధ గ్రామాల గృహలక్ష్మి లబ్దిదారులకు ప్రొసిడింగ్‌లు పంపిణీ, దీంతో పాటు మానాయికుంట, గురజాల గ్రామాల మధ్య నిర్మించిన వంతెన ప్రారంభోత్సవ కార్యక్రమాలకు వస్తున్నందున లబ్దిదారులతో పాటు ప్రజలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# తుంగతుర్తి వార్త



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*తిరుమలగిరి 24 ప్రభాతవార్త*



ఇండియన్ స్వచ్ఛత లీగ్, స్వచ్ఛత హీ సేవలో భాగంగా మున్సిపాల్టీ కేంద్రంలోని 5,6 వార్డులలో మున్సిపల్ చైర్మెన్ పోతరాజు రజిని రాజశేఖర్ ఆదివారం వార్డులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్టోబర్ 1న వచ్చే ఆదివారం కూడా స్వచ్ఛత ఆదివారముగా పరిగణించి వార్డులను శుభ్రం చేయాలని అన్నారు. మున్సిపాల్టీలోని అన్ని వార్డులు పరిశుభ్రతతో ఉండడానికి అందరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, వార్డు కౌన్సిలర్లు శ్రీలత, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, అఖిల, లక్ష్మణ్, పరశురాం, ఉమేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

*తిరుమలగిరి 24 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి గాదరబోయిన సురేష్, రామచంద్రన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధులకు సేవా కార్యక్రమం

*నాగారం 24 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం గ్రామంలో ఆదివారం సిఎస్ఐ సెంట్ పాల్ చర్చిలో స్థానిక సంఘ కాపరి ఎస్.జోసెఫ్ మరియు సంఘం ఆధ్వర్యంలో వయో వృద్ధుల వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వయో వృద్ధులకు సేవ చేసి సంఘ కాపరి జోసెఫ్ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం వయో వృద్ధులను శాలువాలతో సన్మానించారు. తదనంతరం ఆనందోత్సవాల మధ్య కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు భిక్షం, రామ్మూర్తి, కొమరయ్య, లక్ష్మయ్య, కీర్తన, వర్షిణి, అక్షయ, కార్తీక్, అమూల్య, యశ్వంత్, ఉత్తేజ్, విల్సన్ తదితరులు పాల్గొన్నారు.



# విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుని అనుగ్రహం మన అందరిపై ఉండాలి

గుర్రంపోడ్, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త:

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొప్పోలు గ్రామంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. గుర్రంపోడ్ మండలంలోని శాంతినగర్ (వద్దిరెడ్డిగూడెం), గుర్రంపోడ్, చామలేడు, బొల్లారం, బుడ్డారెడ్డిగూడెం, కొప్పోలు నడికూడలోని గ్రామాలలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజాకార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొన్నారు. అన్ని విఘ్నాలు తొలగి అన్ని కార్యాలు సిద్ధించాలని ఆ గణనాథుణ్ణి బుసిరెడ్డి పాండురంగారెడ్డి ప్రార్థించారు. వినాయక చవితిని పురస్కరించుకొని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పలు విగ్రహాలను సందర్శించారు. గణపతి నవరాత్రి



ఉత్సవాల సందర్భంగా బుసిరెడ్డిపాండురంగారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నీ శుభాలకు, కార్యాలకు ఆరంభ సూచికైన, ఆరాధ్య దైవమైన ఆదిదైవం గణనాధుడి దీవెనలతో పాడి పంటలు, ప్రకృతి మరింత అభివృద్ధి మరియు శుభకరంగా ఉండాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్‌కుమార్‌రెడ్డి, షేక్ సయ్యద్ మియా, నెల్లికల్లు సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, ఉపసర్పంచ్ లాలయ్యగౌడ్, మండలరైతు సమన్వయ సమితి అధ్యక్షులు బల్గూరి నగేష్, మాజీమండల అధ్యక్షుడు గుండెబోయిన కిరణ్‌కుమార్‌యాదవ్, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, పల్‌రెడ్డి లక్ష్మారెడ్డి, లాల్‌గౌడ్, నాగరాజు, మేకల నాగిరెడ్డి కోటిరెడ్డి మేకల, చంద గోవింద్‌రెడ్డి, వద్దిరెడ్డి రామాంజరెడ్డి, మోపురి శ్రీనివాస్‌రెడ్డి, కున్‌రెడ్డి లక్ష్మారెడ్డి మేకల మధుసూధన్‌రెడ్డి,వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి, వద్దిరెడ్డి సురేష్‌రెడ్డి, మార్తాల బాలశివరెడ్డి, వద్దిరెడ్డి సత్యంరెడ్డి, చందా వినోద్‌రెడ్డి, వద్దిరెడ్డి కొండల్‌రెడ్డి, కమతం జగదీశ్వర్‌రెడ్డి, కమతం ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు రాగిజావ,వెజ్‌సలాడ్ పంపిణి

చండూరు,24సెప్టెంబర్,ప్రభాతవార్త:

చండూరులోని పద్మావతి కాలనీలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద చేనేత పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం భక్తులకు రాగిజావ, వెజ్ సలాడ్ పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యానికి అందరూ ప్రాముఖ్యత ఇవ్వాలని ఆకాంక్షించారు. అంతా అన్నదానాలు, పరమాన్నాలు దేవుడికి నైవేద్యంగా సమర్పిస్తుండగా, తాము మాత్రం ఆరోగ్యగణపతి కింద ఈ కార్యక్రమం చేపట్టి భక్తులకు రాగిజావ, వెజ్ సలాడ్ పంపిణి చేశామని తెలిపారు. భక్తులంతా ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యకరమైన అలవాట్లను అలర్చుకోవాలని అన్నారు.రానున్న కాలంలో చేనేత పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వారు వెల్లడించారు ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ కోడి గిరిబాబు, కౌన్సిలర్లు గుంటి వెంకటేశం, చిలుకూరి రాధికాశ్రీనివాసులు, నాయకలు కొత్తపాటి సతీష్,పులిపాటి ప్రసన్న, గండూరి జనార్ధన్,ఏనుగు వెంకట్‌రెడ్డి,ఎలే చంద్రశేఖర్,చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు



రాపోలు ప్రభాకర్, దాత ఎలే శ్రీనివాసులు,ఏలె నరేందర్,రాపోలు వెంకట సత్యనారాయణ,రాపోలు జగదీశ్వర్, నాయకులు కర్నాటి శ్రీనివాసులు, చెరుపల్లి కృష్ణ,సంగెపు శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం,పులిపాటి గోపయ్య, చెరుపల్లి వెంకటేశం, రావిరాల అశోక,తదితరులు పాల్గొన్నారు.




## బిసి యువజన సంఘం అధ్యక్షునిగా చిలువేరు వేణు

చండూరు/గట్టుప్పల్,24సెప్టెంబర్,ప్రభాతవార్త:



బిసి యువజన సంఘం గట్టుప్పల మండల అధ్యక్షుడిగా చిలువేరు వేణు నియమితు లయ్యారు. చిలువేరు వేణును మండల అధ్యక్షుడిగా నియమించి నట్లు ఆ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ గౌడ్ ఆదివారం గట్టుప్పల్‌లో ఏర్పాటు చేసిన బిసి యువజన సంఘం సమా వేశంలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల కార్తీక్ గౌడ్, కొప్పు రామ కృష్ణ, చండూరు మండల అధ్యక్షుడు మధు, బొల్లేపల్లి లక్ష్మణ్, మామిడాల మోజేష్, రాఘవేంద్ర, పెద్దగోని ప్రశాంత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలపై మంత్రి నిర్లక్ష్య వైఖరి

**.... పల్లా దేవేందర్‌రెడ్డి**

చండూరు,24సెప్టెంబర్,ప్రభాతవార్త:



అంగన్వాడీ ఉద్యోగులు పర్మినెంట్ చేయాలని,కనీసవేతనం 26వేలు ఇవ్వాలని పోరాటం చేస్తుంటే రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి పట్టించు కోవడం విచరకరమని,కక్ష సాధింపు చర్య మానుకోవాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. చండూరులో జాయింంట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో జరిగిన అంగన్వాడీల 14వ రోజు సమ్మెల్యే ఆయన పాల్గొని మాట్లాడుతూ గత 14రోజులుగా అంగన్వాడీలు సమ్మె చేస్తున్నా సమస్య పరిష్కరించకుండా చోద్యం చూస్తున్నాయని విమ ర్శించారు. తక్షణమే ముఖ్యమంత్రి అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.హామీలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, ఏఐటియుసి జిల్లా మాజి అధ్యక్షుడు నలపరాజు సతీష్‌కుమార్, చాపల శ్రీను ,ఏఐటియుసి మండల అధ్యక్షుడు దోటి వెంకన్న, రైతు సంఘం మండల కార్యదర్శి బండమీది వెంకన్న, అంగన్వాడీ టీచర్ కేదారి, సునీత, రాధిక, రాజేశ్వరి, శోభ, తారక, జ్యోతి, జగదీశ్వరి, నాగమణి, రమణమ్మ, శారద, జంగమ్మ, పార్వతమ్మ, ఉష, వనజ,తదితరులు పాల్గొన్నారు.

## కటికర్ల చెన్నయ్య మృతి బాధాకరం

**దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్**

డిండి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

డిండి గ్రామ సర్పంచి మేకల సాయమ్మ తండ్రి, కటికర్ల చెన్నయ్య మృతి బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్‌పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారం డిండి గ్రామంలో చెన్నయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారిలో మనో ధైర్యాన్ని నింపారు.చెన్నయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట ఎంపిపి మాధవరం సునీతజనార్దన్ రావు, పట్టణ అధ్యక్షుడు గిరమోని శ్రీను, మేకల కాశన్న, ఎంపిటిసి బూషిపాక వెంకటయ్య, తండు చంద్రయ్య, శ్రీనివాస్ గౌడ్, తండు శ్రీను,శైలేష్, తిరపతయ్య, బొడ్డుపల్లి కృష్ణ, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్ల సమస్యలను పరిష్కరిస్తాము

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



మండలం కేంద్రంలోని యెఎస్‌టిపిఎల్ సంస్థ మేనేజ్‌మెంటు స్థానిక లారీ ఓనర్లకు లోడింగ్ ఇవ్వడంలేదని కంపెనీ ముందు స్థానిక లారీలకు లోడింగ్ ఇవ్వాలని కంపెనీ ముందు టెంట్ వేసి నిరసనకు దిగారన్న విషయం తెలుసుకున్న నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య వారి దీక్షా శిబిరానికి చేరుకుని సంగీభావం తెలిపారు.స్థాణిక ఎస్పై మరియు సంస్థ మేనేజ్మెంట్‌తో మాట్లాడి వారి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్,కంచర్ల

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త



అక్టోబర్ రెండున మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఆవరణలో నూనతంగా నిర్మించిన ఇంజనీరింగ్ కళాశాల భవనం, స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎగ్జామినేషన్ బ్రాంచ్ ప్రారంభోత్సవాలు చేయడానికి రాష్ట్ర విద్యాశాక మంత్ర ఇసబితా ఇంద్రారెడ్డి , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్, విద్యుత్ శాఖ గుంటకండ్ల జగధీశ్వర్ రెడ్డిలు రానున్న నేపధ్యంలో ప్రారంభోత్సవ ఏర్పాట్లను నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ లు ఆదివారం క్షేత్ర పర్యటన చేసి పరిశీలించారు.కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి, నిర్మాణాల వివరాలను వారికి తెలియజేశారు.కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, పాలకమండలి సభ్యులు కృష్ణారెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ మిర్యాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులతో మమేకమైన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయక మండపాల్లో కొలువు దీరిన విఘ్ననాయకులను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.ఆదివారం వివిధ వినాయక మండపాలను సందర్శించిన ఆయన సెలవు రోజు కావడంతో అన్ని మండపాలలో ఉత్సాహంగా ఉన్న చిన్నారులతో ఆయన మమేకమై వారితో కాసేపు గడిపారు.ఎమ్మెల్యేగా కాకుండా ఒక సహచరునిగా వారితో గడిపి సెల్ఫీలు తీసుకుని ఉత్సాహపరిచారు.చిన్నారుల ఎంతో ఆనందంతో ఆయనతో ఫోటోలు తసుకున్నారు.

## ఫోటో ఎక్స్పోన్ విజయవంతం చేయండి

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

హైద్రాబాద్‌లోని కేబిఆర్ కన్వెన్షన్ హాల్‌లో అక్టోబర్ 6 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే ఫోటో గ్రాఫర్స్ ఎక్స్పోను విజయవంతం చేయాలని ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బీమిడి మాధవ రెడ్డి కోరారు. సంస్థాన్‌నారాయణపురంలోని గ్రందాలయం వద్ద ఫోటో ఎక్స్పో వాల్ పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్, మండల గౌరవ అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య, కొండ శ్రీను, అధ్యక్షులు పాషా, ప్రధాన కార్యదర్శి నీళ్ల రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు అరవింద్‌రెడ్డి, కొండ శ్రీకాంత్, లింగస్వామి, నాగార్జున, సాయి, చిలువేరు శేఖర్, దినేష్, ప్రదీప్, పోచంపల్లి మండల అధ్యక్షులు పాండు తదితరులున్నారు.

# అక్టోబర్ 2న మంత్రి కెటిఆర్ పర్యటన



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** అక్టోబర్ 2రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి, ఐటిశాఖ మంత్రి కెటి రామారావు నల్లగొండలో పర్యటించనున్నారు. కెటిఆర్ పర్యటన సమాచారం నేపథ్యంలో నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్ నల్లగొండ పట్టణంలో కెటిఆర్ శంకుస్థాపన, ప్రారంభం చేయనున్న పలు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి భవనం, పరిపాలన భవనం, పరీక్షల బ్రాంచ్, స్పోర్ట్స్ కాంప్లెక్స్ తదితర భవనంలు రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి, ఐటిశాఖ మంత్రి కెటిఆర్ ప్రారంభించడానికి అధికారులు ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆయా భవనంలు మహాత్మా గాంధీ యూనివర్సిటీ వి.సి.గోపాల్‌రెడ్డితో పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మర్రిగూడ బైపాస్ జంక్షన్, ఐటి హబ్, సమీకృత వెజ్ నాన్‌వెజ్ మార్కెట్, ఎన్జీకళాశాలలో పనులు పరిశీలించి నిర్వహించే కార్యక్రమాలపై పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 2న నల్లగొండ పట్టణంలో సుమారు రూ.750కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభం చేయనున్నట్లు తెలిపారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల బిల్డింగ్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం, ఎగ్జాబినేషన్ బ్రాంచ్, 90కోట్లతో నిర్మించిన ఐటి హబ్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. మర్రిగూడ బైపాస్ వద్ద రూ. 118 కోట్లతో చేపట్టిన డివైడర్స్, లైటింగ్, జంక్షన్ అభివృద్ధి పనులు ప్రారంభం చేసుకోవడం, రూ.87కోట్లతో అంతర్గత రోడ్లు అభివృద్ధి పనులకు శంకుస్థాపన సుమారు రూ.10కోట్లతో నిర్మాణం చేసిన సమీకృత వెజ్‌నాన్‌వెజ్, ఫ్రూట్స్, ఫ్లవర్ మార్కెట్ ప్రారంభం, క్లాక్ టవర్ సెంటర్ వద్ద రూ.234కోట్లతో చేపట్టనున్న కళాభారతి, ఉదయ సముద్రం ట్యాంక్ బండ్, వల్లభరావు చెరువు, నెక్లస్ రోడ్డు, ఐటి హబ్‌నుండి ట్యాంక్ బండ్ రోడ్డు, ఛాయా సోమేశ్వర దేవాలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన రూ.216కోట్లతో చేపట్టిన యుజిడి పనులకు, రూ.56కోట్లతో పట్టణంలో మిగిలిన ప్రాంతాలకు త్రాగునీరు సరఫరా పనులు, ఆరు సూట్లతో నిర్మాణం చేయనున్న అర్ అండ్ బి అతిథి గృహం, ఆర్అండ్ బి కార్యాలయ భవనం నిర్మాణానికి ఎన్.జికళాశాలలో రూ.36కోట్లతో అధనపు తరగతి గదులు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రూ. 1300నుండి 1400కోట్లతో నల్లగొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ప్రగతి నివేదన సభ నిర్వహిస్తామని ఈ సభలో నల్లగొండ అభివృద్ధిని కాంక్షించే యువత, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లాకలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో ముఖ్యంగా ఐటి హబ్ ప్రారంభం వలన యువతకు ఎంతో ఉపయోగం అని, ఐటి హబ్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. దీనిని ఇక్కడ విద్యను అభ్యసించే ఉన్నత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రి కెటిఆర్ పర్యటన దృష్ట్యా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ రమణాచారి, ఆర్అండ్ బి ఈఈ నరేందంరెడ్డి, ప్రజారోగ్య శాఖ ఈఈ సత్యనారాయణ, టౌన్ ప్లానింగ్ అధికారి నాగిరెడ్డి, మున్సిపల్ డిఈలు, ఏఈలు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్టపగలే పిఏపల్లిలో

# దొంగల బీభత్సం

**-8తులాలు బంగారం, 5లక్ష నగదు చోరీ**

**-సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న కొండమల్లేపల్లి సీఐ రావేందర్‌రెడ్డి, ఎస్ఐలు రంజిత్‌రెడ్డి, వీరబాబు**






**పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబర్24, ప్రభాతవార్త:** పట్టపగలే ఇంట్లో ఎవరు లేని సమయంలో దొంగలు పడి బీభత్సం సృష్టించిన సంఘటన మండల కేంద్రంలో ఎంపిడివో కార్యలయం ప్రక్కన కిరాణం షాపులో ఆదివారం నాడు చోటుచేసుకుంది, గుడిపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం నల్లగొండ జిల్లా పిఏపల్లి మండల కేంద్రన్నికి చెందిన వంగాల లచ్చిరెడ్డి ఇంట్లో గుర్తు తెలియని దుండగులు 8తులాల బంగారం, 5లక్షల నగదు చోరీకి పాల్పడ్డారు. లచ్చిరెడ్డి అతన్ని భార్య పద్మతో కలిసి నేడిన్‌చర్లలోని తమ కూతురు ఇంటికి వెళ్లడం జరిగింది, ఇంటికి తాళం వేసి వెళ్లగా ఇంట్లో ఎవరులేరని గమనించిన దొంగలు ఆదివారం మద్యాహ్నం సమయంలో చోరీకి పాల్పడడం జరిగింది, లచ్చిరెడ్డి తిరిగి ఇంటి వచ్చి చూడగా తలుపులు తాళాలు పగులగొట్టి ఉండడం చూసి వెంటనే బాధితుడు పోలీసులకు పిర్యాదు చేసుకొవడం జరిగింది, సమాచారం తెలుసుకున్న కొండమల్లేపల్లి సీఐ రావేంద్రర్‌రెడ్డి, ఎస్ఐలు రంజిత్‌రెడ్డి, వీరబాబు సంఘటన స్థలాన్నికి చేరుకొని పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా సీఐ రావేంద్రర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో గుర్త తెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. దొంగలను వెంటనే పట్టుకుని తీరుతామని ఆయన బాధితునికి ధైర్యం చెప్పడం జరిగింది, బాధితుని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు గుడిపల్లి పోలీసులు తెలిపారు.

# మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ ఎన్నిక

## అధ్యక్షులుగా శ్రీనివాస్, కార్యదర్శిగా వెంకటరమణచౌదరి(బాబి)

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త**



నూతన కార్యవర్గం



అధ్యక్షులుగా గౌరు శ్రీనివాస్



ప్రధానకార్యదర్శిగా బోగవెల్లి వెంకటరమణచౌదరి

రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ 2023-24 పాలకవర్గం ఎన్నికలు ఉత్కంఠబరితంగా ఆదివారం అసోసియేషన్ భవనంలో జరిగాయి. రైస్‌మిల్లర్స్ అధ్యక్షులుగా గౌరు శ్రీనివాస్ పేరును రాష్ట్ర మిల్లర్స్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ ప్రతిపాదించగా డాక్టర్ బండారు కుశలయ్య బలపరిచారు. నామినేషన్ల సమయం ముగిసే వరకు ఏ ఒక్కరు అధ్యక్ష స్థానానికి పోటీ చేసేందుకు ముందుకు రాకపోవడంతో గౌరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిల్లర్స్ ప్రధానకార్యదర్శిగా బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి) ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ప్రధానకార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ చేశారు. వెంకటేశ్వర్లు, ఎస్.గుడిపాటి శ్రీనివాస్, గంట సంతోష్‌రెడ్డిలు పోటీ చేయగా గుడిపాటి శ్రీనివాస్‌పై 05 ఓట్ల మెజార్టీతో సంతోష్‌రెడ్డి ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. రైస్‌మిల్లర్స్ కార్యదర్శి(2) పదవికి రంగా లింగయ్య, మాశెట్టి శ్రీనివాస్, గుడిపాటి అప్పారావులు పోటీ చేయగా మాశెట్టి శ్రీనివాస్‌పై 27 ఓట్ల మెజార్టీతో రంగా లింగయ్య జాయింట్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా పైడిమరి సురేష్, చిల్లంచర్ల శ్రీనివాస్‌లు పోటీ చేయగా పైడిమరి సురేష్‌పై ఛ్లించర్ల సుదర్శన్ 21 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 10 మంది కార్యవర్గ సభ్యుల కోసం 35 మంది అభ్యర్థులు పోటీ చేయగా డ్రా పద్దతిలో పది మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా గౌరు శంకర్‌రావు, రాయిని శ్రీనివాస్, బూరుగు సత్యనారాయణ, పబ్బతి కరుణాకర్‌రావు, పైడిమరి రంగనాథ్, వెన్నె వెంకటకాశి రామారావు, ఓరుగంటి సత్యనారాయణ, గార్లపాటి శ్రీనివాస్, గార్లపాటి మధు, ఓరుగంటి రమేష్‌లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ప్రభుత్వ డిగ్రీకళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ పందిరి రవీందర్ వ్యవహరించారు. మిల్లర్స్ ఎన్నికల్లో 85మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. విజయం సాధించిన అభ్యర్థులు రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో పెద్ద సంఖ్యలో భాణసంచకాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, జిల్లా నాయకులు డాక్టర్ బండారు కుశలయ్య, రేపాల మధుసూధన్, రేపాల అంతయ్య, గార్లపాటి ధనుమల్లయ్య, మంచుకొండ వెంకటేశ్వర్లు, వింజం శ్రీధర్, నూకల హన్మంతరెడ్డి, రంగా రంజిత్, రంగా హరినాథ్, రంగా శ్రీధర్, వింజం రాజేందర్‌ప్రసాద్, ముక్క రామ్మూర్తి, జనార్థన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.